RNI TELTEL 2024/90138

# సూర్య

జాతీయ తెలుగు దినపత్రిక
తెలుగు




హైదరాబాద్ । మేడ్చల్ । రంగారెడ్డి । మహబూబ్ । కరీంనగర్ । అదిలాబాద్ । మెదక్ । వరంగల్ । ఖమ్మం । నిజామాబాద్ । నల్లగొండ । భద్రాద్రి కొత్తగూడెం
ప్రధాన సంపాదకులు : కురిమీళ్ల చంద్రశేఖర్ గౌడ్
శుక్రవారం 15 - మే - 2026
సంపుటి : 05
సంచిక : 0 56
పేజీలు : 8
వెల - 5 /

CIRCULATED IN HYDERABAD | MEDCHAL MALKAJGIRI | RANGAREDDY |KHAMMAM | KARIMNAGAR | MAHABOOBNAGAR | YADADRI BHUVANAGIRI | NALGONDA | NIZAMABAD | WARANGAL | MAHABUBABAD | MEDAK | ADILABAD | RANGAREDDY
CHIEF EDITOR: KURIMILLA CHANDRA SHEKAR GOUD
Friday 15 - 05 - 2026
VALLUM - 05
ISSUE 0 56
PAGES - 8
RS 5 /

## జిన్‌పింగ్‌పై ట్రంప్ ప్రశంసలు

తనకుమంచి స్నేహితుడని
అంటూ పొగడ్తలు
ఇరు దేశాల మధ్య శిఖరాగ్ర
సదస్సులో ట్రంప్ 2లో



## సీఎం విజయ్ కీలక నిర్ణయం..

తమిళనాడు ప్రభుత్వ ఉద్యోగులకు గుడ్ న్యూస్

తమిళనాడు ప్రభుత్వ ఉద్యోగులకు కరవు భత్యం పెంపు
డీఏను 58 శాతం నుంచి 60 శాతానికి పెంచిన విజయ్ సర్కార్
ఈ నిర్ణయంతో 16 లక్షల మంది ఉద్యోగులు, పెన్షనర్లకు లబ్ధి
ప్రభుత్వంపై ఏటా రూ.1,230 కోట్ల అదనపు భారం
2026 జనవరి 1 నుంచే ఈ పెంపు వర్తింపు

2లో



## భద్రాద్రిని దర్శించుకున్న తుమ్మల

ఆలయ అభివృద్ధికి
ప్రత్యేక చొరవ

భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారిని తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు దర్శించుకున్నారు.


2లో

# బండి భగీరథ్

## బెయిల్ పిటిషన్ విచారణ

### వారం రోజులకు వాయిదా వేసిన కోర్టు

### బెయిల్‌పై నేడు తీర్పు ఇవ్వనున్న హైకోర్టు


2లో

బండి భగీరథ్ ముందస్తు బెయిల్ పిషటన్‌పై విచారణనను హైకోర్టు వెకేషన్ బెంచ్ వారం రోజులకు వాయిదా వేసింది. నిందితుడు బండి సాయి భగీరథ్ తరపు న్యాయవాది హైకోర్టులో ముందస్తు బెయిల్ పిటిషన్ దాఖలు చేయగా.. హైకోర్టు విచారణ వారం రోజులు వాయిదా వేసింది. భగీరథ్ దాఖలు చేసిన ముందస్తు, మధ్యంతర బెయిల్ పిటిషన్లపై తెలంగాణ హైకోర్టులో గురువారం సుదీర్ఘ విచారణ జరిగింది. ఇరుపక్షాల వాదనలు విన్న న్యాయస్థానం, మధ్యంతర బెయిల్‌పై నిర్ణయాన్ని శు క్రవారానికి వాయిదా వేయగా, ముందస్తు బెయిల్ పిటిషన్‌పై విచారణను వారం రోజుల పాటు వాయిదా వేసింది. విచారణ సందర్భంగా పబ్లిక్ ప్రాసిక్యూటర్ కీలక అంశాలను లేవనెత్తారు.

# నీట్–యూజీ2026 రద్దు...

# మోడీ సర్కార్ ఫెయిల్

మోడీ హయాంలోనే 93 పేపర్లు లీక్ - ఆందోళనలో రెండు కోట్ల మంది విద్యార్థులు - కేంద్రం తీరుపై ముఖ్యమంత్రిరేవంత్ రెడ్డి ఆగ్రహం

నీట్–యూజీ2026 రద్దు... మోడీ ప్రభుత్వ నియంతృత్వ... నిరంకుశ నిర్ణయమని తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి విమర్శించారు. కేంద్ర ప్రభుత్వఏకపక్షరద్దుతో యువత భవితవ్యంపై తీవ్ర ప్రభావం పడుతుందన్నారు. గతపదేండ్లు గాప్రధాని మోడీ హయాంలో93పేపర్లు లీక్ అయ్యాయని ఆగ్రహంవ్యక్తం చేశారు. దీంతో రెండు కోట్ల మంది విద్యార్థులు ఆందోళన చెందుతు న్నారని అన్నారు. పేపర్ లీక్ జరిగితే కనీసం సంబంధిత మంత్రిపై ఎటువంటి చర్యలు తీసుకోలేదని ముఖ్యమంత్రి విమర్శించారు. నీట్ రద్దు.. దేశ ప్రజలను తీవ్ర దిగ్భ్రాం÷–రతికి గురి చేసిన పెద్ద నోట్ల రద్దు వంటిదేనని అన్నారు. కేంద్ర ప్రభుత్వ అనాలోచిత, నిర్లక్ష్యపూరితమైన ఈ నిర్ణయం దేశ యువత భవిష్యత్తును ప్రశ్నార్థకం చేసిందన్నారు. వ్యవస్థీకృతంగా పేపర్ లీక్‌లు, ప్రభుత్వ వైఫల్యాలు దేశ యువతను తీవ్ర అనిశ్చితి, నిరాశలోకి నెట్టాయని చెప్పారు. తీవ్ర ఒత్తిడిలో సంవత్సరాల తరబడి కష్టపడి చదువుకున్న విద్యార్థుల కలలు మోడీ ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా ప్రస్తుతం కల్లలయ్యాయని ఆందోళన వ్యక్తం చేశారు.


2లో

## చివరిగింజ వరకు కొంటాం



### రైతులకు మంత్రి ఉత్తమ్ హామీ

### పొంగులేటితో కలసి పాలేరు ధాన్యం కనుగోళ్లు పరిశీలన

2లో

రాష్ట్రంలో రైతులు పండించిన ధాన్యం చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామని తెలంగాణ పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ విషయంలో వరి రైతులు ఎవరూ అధైర్య పడవద్దని భరోసా కల్పించారు. గురువారం కూసుమంచి మండలం పాలేరులో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాసరెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ మాటాడారు. ట్రాన్స్‌పోర్ట్, హమాలీల విషయంలో కొంత ఇబ్బంది ఉందని చెప్పుకొచ్చారు. రాష్ట్ర వ్యాప్తంగా తిరిగి ఆ సమస్యను ప్రభుత్వం పరిష్కారింస్తోందని పేర్కొన్నారు. యాసంగిలో 85 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని

## ఉత్తర్‌ప్రదేశ్‌లో గాలివాన బీభత్సం..

## 54 మంది మృతి



### ఉత్తరప్రదేశ్‌లో పెను తుపాను సృష్టించిన బీభత్సం

ఈదురు గాలులు, వర్షానికి 54 మందికి పైగా మృతి

ప్రయాగ్‌రాజ్‌లో అత్యధికంగా 16 మంది మృత్యువాత

చెట్లు కూలి, గోడలు పడి పలువురి దుర్మరణం

కొనసాగుతున్న సహాయక చర్యలు.. మృతుల సంఖ్య పెరిగే అవకాశం

2లో

ఉత్తరప్రదేశ్‌లో నిన్న సాయంత్రం సంభవించిన పెను తుపాను తీవ్ర విషాదాన్ని మిగిల్చింది. భారీ వర్షం, ధూళి, బలమైన ఈదురు గాలులతో కూడిన ఈ విలయానికి రాష్ట్రంలోని పలు జిల్లాల్లో మృతుల సంఖ్య 54కి చేరింది.

ఈ ప్రకృతి ప్రకోపానికి వందలాది చెట్లు నేలకూలాయి, ఇళ్లు దెబ్బతిన్నాయి, విద్యుత్, కమ్యూనికేషన్ వ్యవస్థలు పూర్తిగా స్తంభించిపోయాయి.

అధికారులు సహాయక చర్యలను ముమ్మరం చేశారు.


2లో



# ఢిల్లీ మద్యం కేసు

### సామాజిక మాధ్యమాల్లో దుష్ప్రచారం

### తీవ్రంగా పరిగణిచిన ఢిల్లీ హైకోర్టు

ఢిల్లీ మద్యం విధానం కేసుకు సంబంధించి న్యాయవ్యవస్థపై సామాజిక మాధ్యమాల్లో జరుగుతున్న దుష్ప్రచారాన్ని ఢిల్లీ హైకోర్టు తీవ్రంగా పరిగణించింది. న్యాయమూర్తులను, కోర్టు విచారణలను కించపరిచేలా వ్యవహరిస్తున్నారంటూ ఆమ్ ఆద్మీ పార్టీ(ఆప్) అధినేత అరవింద్ కేజీవ్రాల్ సహా పలువురు ఆప్ నేతలపై కోర్టు ధిక్కార చర్యలకు ఉపక్రమించింది. ఈ మేరకు జస్టిస్ స్వర్ణకాంత శర్మ గురువారం కీలక ఉత్తర్వులు జారీ చేశారు. న్యాయపరమైన అంశాలను కోర్టులో ఎదుర్కోవాల్సింది పోయి, వాటిని సోషల్ మీడియా వేదికగా ప్రజల్లోకి తీసుకెళ్లి.. న్యాయవ్యవస్థపై వ్యతిరేకతను పెంచేలా ప్రచారం చేస్తున్నారని కోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. తనపై, న్యాయస్థానంపై అత్యంత హేయమైన, కోర్టు ధిక్కారపూరితమైన అంశాలను ఉద్దేశపూర్వకంగా ప్రచారం చేస్తున్నారని జస్టిస్ స్వర్ణకాంత శర్మ పేర్కొన్నారు. కేజీవ్రాల్ ఈ న్యాయ వివాదాన్ని ఓ బహిరంగ ప్రచారంగా మార్చేశారన్న ఆమె.. ఇది న్యాయ ప్రక్రియను అగౌరవపరచడమేనని అభిప్రాయపడ్డారు.

## పొదుపు మంత్రంపై మహా సిఎం వినూత్న ప్రయోగం



రాయల్ ఎన్‌ఫీల్డ్‌పై విధాన సభకు పయనం 2లో

## పొదుపు చర్యలకు దిగిన ఢిల్లీ ప్రభుత్వం



వారానికి రెండు రోజులు వర్క్ ఫ్రమ్ హోమ్

వారానికి ఒకరోజు నో వెహికిల్ డే

సిఎం రేఖాగుప్తా పలు నిర్ణయాలు ప్రకటన

2లో

## చేప ప్రసాదం ఏర్పాటు పకడ్బందీగా ఉండాలి : మంత్రి పొన్నం ప్రభాకర్


2లో

## బండి భగీరథ్ బెయిల్ పిటిషన్ విచారణ

కరీంనగర్‌లో బాధితురాలిపై తప్పుడు కేసు నమోదు చేశారని కోర్టుకు తెలిపారు. బాధితురాలి తల్లి పేట్‌బషీరాబాద్ పోలీస్ స్టేషన్‌కు వెళ్లిన సమయంలో, కరీంనగర్ పోలీసులకు సమాచారం ఇచ్చి కేసు నమోదు చేశారని వివరించారు. నిందితుడు కేంద్ర మంత్రి కుమారుడు కావడంతో ఈ కేసులో సాక్ష్యాధారాలను ప్రభావితం చేసే అవకాశం ఉందని పీపీ వాదించారు. అయితే, దీనిపై స్పందించిన హైకోర్టు.. 'ప్రతిసారీ నిందితుడు కేంద్ర మంత్రి కుమారుడని పదే పదే చెప్పాల్సిన అవసరం లేదు' అని వ్యాఖ్యానించింది. భగీరథ్ తరఫున అడ్వకేట్ కృష్ణకాంత్ తన వాదనలు వినిపిస్తూ.. ఈ కేసులో భగీరథ్‌పై 'పోక్సో' చట్టం వర్తించదని, ఇందుకు సంబంధించి పూర్తి ఆధారాలను కోర్టుకు సమర్పించామని తెలిపారు. యువతి మైనర్ అనే నెపంతో విచారణకు వెళ్లే సమయంలో భగీరథ్‌ను అరెస్ట్ చేసే అవకాశం ఉందని, అందుకే బెయిల్ పిటిషన్ దాఖలు చేసినట్లు పేర్కొన్నారు. 'బండి సంజయ్ కుమారుడు కావడంతోనే నిరాధారంగా పోక్సో చట్టాన్ని ప్రయోగించారు. సోషల్ మీడియాలో అసత్య ప్రచారం చేస్తూ పొలిటికల్ ట్రయల్స్ నిర్వహిస్తున్నారు. నిందితుడిని సామాన్యుడిలాగే పరిగణించి న్యాయం చేయాలి' అని ఆయన కోరారు. ఇక, తమ వాదనలు వినిపించడానికి సమయం కావాలని బాధితురాలి తరఫు న్యాయవాది కోరడంతో, కోర్టు శుక్రవారం మధ్యంతర బెయిల్‌పై తుది నిర్ణయం తీసుకుంటామని వెల్లడించింది. కాగా, ముందస్తు బెయిల్ రావడానికి వారం సమయం పట్టేలా ఉండటంతో, ఆ వారం లోపు అరెస్టు కాకుండా ఉండేందుకు బండి భగీరథ్ న్యాయవాది మధ్యంతర బెయిల్ కోరారు. దీనిపై నేడు కోర్టు ఇచ్చే ఆదేశాలు బండి భగీరథ్‌కు కీలకం కానున్నాయి. బండి సాయి భగీరథ్ ఇంటరిమ్ ప్రొటెక్షన్ (మధ్యంతర రక్షణ)పై విచారణను వాయిదా వేస్తున్నట్టు హైకోర్టు తెలిపింది. బాలికపై లైంగిక దాడి, ఇతర నేరారోపణల నేపథ్యంలో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమారుడు బండి సాయి భగీరథ్‌పై పోక్సో కేసు నమోదైన విషయం తెలిసిందే. బండి సాయి భగీరథ్ కోసం గాలింపు చర్యలు మొదలు పెట్టిన పేట్ బషీరాబాద్ పోలీసులు మంగళవారం కరీంనగర్‌కు వెళ్లి, విచారణ నిమిత్తం భగీరథ్‌ను వెంట తీసుకొని బుధవారం మధ్యాహ్నం 2గంటలకు పేట్ బషీరాబాద్ పోలీస్‌స్టేషన్‌లో హాజరుకావాలని అతడి మేనమామ వంశీకృష్ణకు నోటీసులు కూడా అందజేశారు. అయితే బుధవారం మధ్యాహ్నం విచారణకు పోలీసులు సిద్ధంగా ఉన్నా నిందితుడు మాత్రం హాజరుకాకుండా డుమ్మాకొట్టాడు. పైగా వ్యక్తిగత కారణాలతో తాను ఈ రోజు విచారణకు హాజరుకాలేక పోతున్నానని, పూర్తి ఆధారాలతో ఈ నెల 15న హాజరై పోలీసులకు సహకరిస్తానని, రెండు రోజుల గడువు ఇవ్వాలంటూ పోలీసులకు పంపిన ఈ-మెయిల్‌లో పేర్కొన్నాడు. ఇప్పుడు హైకోర్టు బెయిల్ పిటిషన్పై విచారణ వాయిదా వేయడంతో 15న విచారణకు హజరవుతాడా లేదా అన్న అనుమానం ఉంది.

# నీట్-యూజీ2026 రద్దు... మోడీ సర్కార్ ఫెయిల్

ఎంతోమంది విద్యార్థుల తల్లిదండ్రులు అప్పులు చేసి, కొంతమంది పేరెంట్స్ నగలు అమ్మి తమపిల్లలనునీట్ ఎగ్జామ్ కు ప్రిపేర్ చేయించారని... వారి ఆశలన్నీగల్లంతవడంబాధాకరమన్నారు. 2019 నుండి 15 రాష్ట్రాల్లో ప్రధాన నియామక పరీక్షల పేపర్లు లీక్ అయినా, ఒక్క కేంద్ర మంత్రి కూడా రాజీనామా చేయలేదని గుర్తు చేశారు. బీజేపీ పాలిత రాష్ట్రాలే ఈ లీక్‌లకు ప్రధాన కేంద్రాలుగా మారాయని సీఎం రేవంత్ రెడ్డి ఆరోపించారు. గుజరాత్ రాష్ట్రంలోనే 14 పేపర్లు లీక్ అయ్యాయన్నారు. 2014 మే నెలలో నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చినప్పటి నుండి, భారతదేశంలోని ప్రభుత్వ పరీక్షా వ్యవస్థలో వ్యవస్థీకృత లోపాలు బహిర్గతమయ్యాయని చెప్పారు. కాంగ్రెస్ విడుదల చేసిన 'ది పేపర్ లీక్ డెకేడ్' శ్వేతపత్రం ప్రకారం, కేంద్ర, రాష్ట్ర పరీక్షలలో 93 పేపర్ లీక్ ఘటనలుజరిగాయని ఈ సందర్భంగా సీఎం ప్రస్తావించారు. వీటివల్ల సుమారు 2 కోట్ల మంది విద్యార్థులు ప్రభావితమయ్యారని చెప్పారు. 2024లో కేవలం ఎనిమిది వారాల్లోనే నాలుగు ప్రధాన జాతీయ పరీక్షలు రద్దయ్యాయని తెలిపారు. నీట్-యూజీ (24 లక్షల మంది అభ్యర్థులు), యుజిసి-నెట్ (9 లక్షలు), సిఎస్ఐఆర్-నెట్, నీట్-పిజిరద్దుఅయినట్టు గుర్తు చేశారు. 2024లో ఉత్తరప్రదేశ్ పోలీస్ కానిస్టేబుల్ పరీక్ష (16 లక్షల మంది మహిళలతో సహా 48 లక్షల మంది అభ్యర్థులు) కూడా కొన్ని రోజుల్లోనే రద్దైందని, ప్రధాని సొంత రాష్ట్రమైన గుజరాత్‌లో 14 ప్రధాన లీక్‌లు జరిగాయన్నారు. ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, హర్యానా వంటి ఇతర బీజేపీ పాలిత రాష్ట్రాలు కూడా ఈ కుంభకోణాల జాబితాలో ఉన్నాయని తెలిపారు. ప్రభుత్వం 2024 ఫిబ్రవరిలో 'పబ్లిక్ ఎగ్జామినేషన్స్ (తప్పుడు మార్గాల నివారణ) చట్టం'ను ఆమోదించినప్పటికీ, పెద్ద కుంభకోణాలు వెలుగు చూసిన తర్వాత, 2024 జూన్ వరకు దాని నోటిఫికేషన్‌ను కేంద్రం ఆలస్యం చేసిందన్నారు. కాగా, తెలంగాణ ముఖ్యమంత్రిగా, విద్యార్థులకు, తల్లిదండ్రులకు సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక హామీ ఇచ్చారు. నీట్రద్దునేపథ్యంలో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఆందోళన చెందవద్దనిభరోసానిచ్చారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతి విద్యార్థికి, వారి కుటుంబానికి అండగా నిలుస్తుందని హామీనిచ్చారు.

# ఢిల్లీ మద్యం కేసు

గతంలో తాను ఒక కళాశాల కార్యక్రమంలో ప్రసంగించిన ఓ వీడియోను ప్రస్తుత కేసుకు ముడిపెడుతూ, అసందర్భంగా సోషల్ మీడియాలో వైరల్ చేయడాన్ని న్యాయమూర్తి తప్పుపట్టారు. ఇలాంటి చర్యలు ప్రజల్లో న్యాయవ్యవస్థ పట్ల తప్పుడు అభిప్రాయాన్ని కలిగిస్తాయని ఆమె ఆందోళన వ్యక్తం చేశారు. న్యాయవ్యవస్థ ప్రతిష్ఠను దిగజార్చేలా సాగుతున్న ఈ దుష్ప్రచారాన్ని ఉపేక్షించే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. ఈ మేరకు కేజ్రీవాల్‌తో పాటు ఆప్ ఎంపీ సంజయ్ సింగ్, పార్టీ నేతలు వినయ్ మిశ్రా, సౌరభ్ భరద్వాజ్‌లకు కూడా కోర్టు ధిక్కార నోటీసులు జారీ అయ్యాయి. న్యాయవ్యవస్థపై బురదజల్లేలా వ్యవహరించినందుకు సమాధానం ఇవ్వాలని ఆదేశించింది న్యాయస్థానం. రాజకీయ పోరాటాలు ప్రజాక్షేత్రంలో జరగాలని, కానీ న్యాయస్థానాల తీర్పులను, న్యాయమూర్తుల వ్యక్తిత్వాన్ని కించపరిచేలా సామాజిక మాధ్యమాలను వాడుకోవడం ప్రజాస్వామ్యానికి చేటు చేస్తుందని ఈ సందర్భంగా కోర్టు హెచ్చరించింది. కాగా.. మద్యం పాలసీ కేసులో ఇప్పటికే రాజకీయ ప్రకంపనలు కొనసాగుతుండగా, తాజాగా హైకోర్టు తీసుకున్న ఈ ధిక్కార చర్యల నిర్ణయం దేశవ్యాప్తంగా చర్చనీయాంశమైంది.

## సింగరేణిలో మహిళా డంపర్ ఆపరేటర్ల నియామకం

మహిళాభివృద్ధికి అధిక ప్రాధాన్యనిస్తున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సింగరేణి సంస్థలో కూడా మహిళా శక్తికి తగు ప్రాధాన్యతనిచ్చి ప్రోత్సహించాలని ఆదేశించడంతో సింగరేణి చరిత్రలో తొలిసారిగా భారీ డంపర్ల ఆపరేటర్లుగా కొందరు మహిళలకు కంపెనీ అవకాశం కల్పించేందుకు చర్యలు చేపట్టింది. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆదేశంపై సింగరేణి యాజమాన్యం మహిళా డంపర్ ఆపరేటర్ల నియామకానికి శ్రీకారం చుట్టింది. ఓపెన్ కాస్ట్ గనుల్లో బొగ్గు, ఓవర్ బర్డెన్ ను గని క్వారీ నుండి ఉపరితలానికి రవాణా చేయడానికి యాజమాన్యం 60 నుంచి 100 టన్నుల భారీ డంపర్లను వినియోగిస్తుంది. సింగరేణిలో గత 50 ఏళ్లుగా నిర్వహిస్తున్న ఓపెన్ కాస్ట్ గనుల్లో ఇప్పటివరకు కేవలం మగ ఆపరేటర్లు మాత్రమే ఈ భారీ డంపర్ లను నడుపుతూ వస్తున్నారు. ఎందుకంటే ఈ డంపర్లను నడపడం కొంత కష్టంతో పాటు శారీరక దృఢత్వం, డ్రైవింగ్ నైపుణ్యం అవసరమై ఉంటాయి, పైగా మండే ఎండల్లోనూ, భారీ వర్షాలు, తీవ్రమైన చలి పరిస్థితులను తట్టుకొని మూడు షిఫ్టుల్లో కూడా డంపర్లు నడపాల్సి ఉంటుంది. ఇంత కష్టతరమైన పనిని పురుష ఆపరేటర్లు మాత్రమే నిర్వహిస్తూ వస్తున్నారు. అయితే సింగరేణి సంస్థలో ఇటీవల మహిళా ఉద్యోగుల సంఖ్య క్రమంగా పెరుగుతూ వచ్చింది. మహిళా శక్తిని సద్వినియోగం చేసుకోవాలని, వారి నైపుణ్యాలను, శక్తి సామర్థ్యాలను కూడా వినియోగించడానికి తగు ప్రాధాన్యత కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వం సింగరేణిని ఆదేశించింది. ఈ నేపథ్యంలో సింగరేణి సంస్థ ఓపెన్ కాస్ట్ గనుల్లో డంపర్ ఆపరేటర్లుగా పని చేయడానికి ఆసక్తి గల మహిళా ఉద్యోగుల నుంచి దరఖాస్తులను కోరింది. మొదట దాదాపు 35 మంది వరకు ముందుకు వచ్చారు. అయితే భారీ డంపర్లను నడపడానికి వారికి అంతకుముందే సాధారణ డ్రైవింగ్ లైసెన్స్ తో పాటు భారీ వాహనాలను నడిపే లైసెన్స్ కూడా అవసరమై ఉన్నాయి. దీనిని దృష్టిలో ఉంచుకున్న యాజమాన్యం సిరిసిల్లలో ఉన్న తెలంగాణ ఇనిస్టిట్యూట్ ఆఫ్ డ్రైవింగ్ ఎడ్యుకేషన్ అండ్ స్కిల్స్ (టైడ్స్)అనే సంస్థ ద్వారా ఆసక్తి గల మహిళలకు కంపెనీ ఖర్చులతో భారీ వాహనాలపై ఉచిత డ్రైవింగ్ శిక్షణను అందించింది. ిక్షణను విజయవంతంగా పూర్తి చేసుకున్న 13 మంది మహిళా ఉద్యోగులు తాము డంపర్ ఆపరేటర్లుగా పనిచేయటానికి సంసిద్ధంగా ఉన్నామని కంపెనీకి తెలిపారు. శిక్షణ పూర్తి చేసుకున్న వీరందరికీ త్వరలో విడుదలయ్యే డంపర్ ఆపరేటర్ల నియామకల్లో అవకాశం కల్పించనున్నట్లు యాజమాన్యం తెలిపింది. రాష్ట్ర ప్రభుత్వం మహిళా సాధికారతపై ప్రత్యేక దృష్టి సారించిన నేపథ్యంలో సింగరేణి సంస్థ కూడా ఆ దిశగా కీలక అడుగులు వేస్తోంది. పురుషులకు మాత్రమే పరిమితమైన కఠినమైన పనుల్లో మహిళలకు సైతం ప్రాధాన్యతనిస్తూ సింగరేణి సంస్థ తొలిసారిగా డంపర్ ఆపరేటర్లుగా మహిళలకు కూడా అవకాశం కల్పించటానికి విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టింది, ఈ విధంగా అనతి కాలంలోనే సింగరేణి సంస్థలో భారీ డంపర్లపై మహిళా ఉద్యోగులు పెద్ద సంఖ్యలో కనపడే అవకాశం ఉంది.

## పొదుపు చర్యలకు దిగిన ఢిల్లీ ప్రభుత్వం

దేశవ్యాప్తంగా ఇంధన పొదుపు, పర్యావరణ పరిరక్షణ, ప్రజా రవాణా వినియోగంపై కేంద్ర ప్రభుత్వం దృష్టి సారిస్తోంది. ఈ నేపథ్యంలో ఢిల్లీ ప్రభుత్వం కూడా కీలక నిర్ణయాలు తీసుకుంది. ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఇచ్చిన పొదుపు సూత్రాల పిలుపు మేరకు ఢిల్లీ ప్రభుత్వం పలు సంస్కరణాత్మక చర్యలను ప్రకటించింది. ముఖ్యమంత్రి రేఖాగుప్తా ఆధ్వర్యంలో తీసుకున్న ఈ నిర్ణయాలు ప్రభుత్వ ఖర్చులు తగ్గించడం, ఇంధన వినియోగ నియంత్రణ, ప్రజా రవాణా ప్రోత్సాహంపై కేంద్రీకృతమై ఉన్నాయి. ట్రాఫిక్ రద్దీ తగ్గించడం, ఇంధన వినియోగాన్ని నియంత్రించడం లక్ష్యంగా ఢిల్లీ ప్రభుత్వం ఉద్యోగులకు వారానికి రెండు రోజులు వర్క్ ఫ్రం హోమ్ విధానాన్ని అమలు చేయాలని నిర్ణయించింది. ఈ నిర్ణయం రేపటి నుంచే అమల్లోకి వస్తుందని సీఎం రేఖా గుప్తా ఆదేశాలు జారీ చేశారు. ఈ విధానం వల్ల ప్రభుత్వ కార్యాలయాలకు వచ్చే వాహనాల సంఖ్య తగ్గి, కాలుష్య నియంత్రణకు తోడ్పడుతుందని ప్రభుత్వం భావిస్తోంది. ప్రభుత్వ ఖర్చులు తగ్గించడంలో భాగంగా సీఎం కాన్వాయ్‌లోని వాహనాల సంఖ్యను నాలుగుకు పరిమితం చేశారు. ఇందులో రెండు ఎలక్ట్రిక్ వాహనాలను వినియోగించాలని నిర్ణయించారు. ప్రజలకు ఆదర్శంగా నిలవాలనే ఉద్దేశంతో ఈ చర్యలు చేపట్టినట్లు ప్రభుత్వం తెలిపింది. పౌరుల్లో దేశభక్తి, సామాజిక బాధ్యత పెంపొందించే లక్ష్యంతో 'నా భారతదేశం ? నా కర్తవ్యం' పేరుతో ప్రత్యేక ఉద్యమాన్ని ఢిల్లీ ప్రభుత్వం ప్రారంభించింది. ఈ కార్యక్రమం 90 రోజుల పాటు కొనసాగనుంది. ఇంధన పొదుపు, ప్రజా రవాణా వినియోగం, పర్యావరణ పరిరక్షణ వంటి అంశాలపై ప్రజల్లో అవగాహన కల్పించడం ఈ ఉద్యమం ప్రధాన లక్ష్యం. ప్రభుత్వ ఉద్యోగులు, మంత్రులు, ఉన్నతాధికారులు ప్రతి సోమవారం తప్పనిసరిగా ఢిల్లీ మెట్రోలోనే ప్రయాణించాలని ప్రభుత్వం ఆదేశించింది. దీనిని 'మండే మెట్రో' పేరుతో ప్రత్యేక కార్యక్రమంగా అమలు చేయనున్నారు. ఈ నిర్ణయం ద్వారా ప్రజారవాణా వినియోగాన్ని ప్రోత్సహించడమే కాకుండా, ట్రాఫిక్ రద్దీ తగ్గించాలనే లక్ష్యాన్ని ప్రభుత్వం ముందుకు తీసుకెళ్తోంది. సామాన్య ప్రజలు కూడా వారంలో కనీసం ఒక రోజైనా 'నో వెహికిల్ డే' పాటించాలని ప్రభుత్వం సూచించింది. వ్యక్తిగత వాహనాల వినియోగాన్ని తగ్గించి, సైకిళ్లు, మెట్రో, బస్సులు వంటి పర్యావరణహిత రవాణా మార్గాలను వినియోగించాలని కోరింది. ప్రభుత్వ శాఖలు వచ్చే ఆరు నెలల వరకు పెట్రోల్, డీజిల్, ఎలక్ట్రిక్ వాహనాల కొనుగోలు చేయొద్దని ప్రభుత్వం నిర్ణయించింది. అవసరమైతే ఇప్పటికే ఉన్న వాహనాలనే వినియోగించాలని ఆదేశాలు జారీ చేసింది. ఇది ప్రభుత్వ ఖర్చులను తగ్గించడమే కాకుండా, వనరుల సమర్థ వినియోగానికి దోహదపడుతుందని అధికారులు పేర్కొన్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు ట్రాన్స్‌పోర్ట్ అలవెన్స్‌ను 10 శాతం పెంచుతూ ఢిల్లీ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ప్రజా రవాణా వినియోగాన్ని ప్రోత్సహించేందుకు ఈ చర్య తీసుకున్నట్లు తెలిపింది. ప్రభుత్వ వ్యయ నియంత్రణలో భాగంగా వచ్చే ఏడాది వరకు అన్ని విదేశీ అధికారిక పర్యటనలను పూర్తిగా రద్దు చేశారు. అత్యవసర పరిస్థితులు మినహా విదేశీ ప్రయాణాలకు అనుమతి ఉండదని ప్రభుత్వం స్పష్టం చేసింది. ఢిల్లీ ఇప్పటికే వాయు కాలుష్య సమస్యతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటోంది. ఈ నేపథ్యంలో ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలు పర్యావరణ పరిరక్షణకు కీలకంగా మారే అవకాశం ఉందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. వర్క్ ఫ్రం హోమ్, మెట్రో వినియోగం, నో వెహికిల్ డే వంటి చర్యలతో వాహనాల సంఖ్య తగ్గి కాలుష్యం నియంత్రణలోకి వచ్చే అవకాశముందని భావిస్తున్నారు.

## చేప ప్రసాదం ఏర్పాటు పకడ్బందీగా ఉండాలి : మంత్రి పొన్నం ప్రభాకర్

**వచ్చే ప్రజలకు ఎలాంటి అసౌకర్యాలు ఇబ్బందులు కలగకుండా పటిష్ట చర్యలు చేపట్టాలి**

**నిరంతర విద్యుత్, త్రాగునీరు పై ప్రత్యేక దృష్టి సారించాలి**

**హైదరాబాద్ జిల్లా బ్యూరో మే 14 సూర్య న్యూస్ :-** నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో చేప ప్రసాదం పంపిణీకి సంబంధించిన చేపట్టే విస్తృత ఏర్పాట్లను సహచర మంత్రులతో సమీక్షించారు. జూన్ 8న మృగశిర కార్తి ముహూర్తంలో మొదటగా సుమారు 60 వేల మంది ఆస్తమా బాధితులు ప్రసాదం స్వీకరించే అవకాశం. జూన్ 8, 2026న ఉదయం 11:00 గంటలవరకు 24 గంటల పాటు మృగశిర కార్తి ముహూర్తంలో నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో నిర్వహించనున్న 179 ఏళ్ల చరిత్ర కలిగిన చేప ప్రసాదం పంపిణీ కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లపై హైదరాబాద్ జిల్లా కలెక్టరేట్‌లో జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్ సమగ్ర సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు వాకిటి శ్రీహరి, మొహమ్మద్ అజారుద్దీన్, రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్, ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయి కుమార్, జిల్లా కలెక్టర్ డా. ప్రియాంక అలా, వివిధ శాఖల అధికారులు, బత్తిని కుటుంబ సభ్యులు, సామాజిక సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

**మంత్రి పొన్నం ప్రభాకర్..** 179 సంవత్సరాలుగా ప్రజల విశ్వాసం, నమ్మకంగా కొనసాగుతున్న చేప ప్రసాదం కార్యక్రమం హైదరాబాద్ నగర ప్రత్యేకతగా నిలిచిందన్నారు. తెలంగాణతో పాటు దేశంలోని పలు రాష్ట్రాలు, విదేశాల నుంచి కూడా వేలాది మంది భక్తులు, ఆస్తమా బాధితులు ఈ కార్యక్రమానికి హాజరవుతారని, ఈసారి సుమారు లక్షలాది మంది ప్రసాదం స్వీకరించే అవకాశం ఉందన్నారు. గత అనుభవాలను సమీక్షించి లోపాలను సరిదిద్దుకుంటూ ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. భారీ జన సామర్థ్యం దృష్ట్యా పోలీసులు కట్టుదిట్టమైన బందోబస్తు, ట్రాఫిక్ నియంత్రణ, పార్కింగ్ నిర్వహణ, క్రౌడ్ కంట్రోల్ చర్యలు చేపట్టాలని సూచించారు. పిక్‌పాకెటింగ్, చోరీలు, చైన్ స్నాచింగ్, ఈవ్ టీజింగ్ వంటి ఘటనలు జరగకుండా ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. కార్యక్రమ ప్రాంగణం, పరిసర ప్రాంతాల్లో రాత్రంతా పూర్తి స్థాయి లైటింగ్ ఏర్పాటు చేయాలని సూచించారు. వైద్య ఆరోగ్య శాఖ ద్వారా అత్యవసర వైద్య సేవలు, అంబులెన్సులు, అవసరమైన మందులు, సీపీఆర్ శిక్షణ పొందిన వైద్య సిబ్బంది మరియు వాలంటీర్లను అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. పోలీస్, ఆర్ అండ్ బీ, జీహెచ్ఎంసీ, వాటర్ బోర్డ్, విద్యుత్, రెవెన్యూ, ఆర్టీసీ, రవాణా, ఫిషరీస్, అగ్నిమాపక, వైద్య ఆరోగ్య, సమాచార శాఖ సమన్వయంతో పనిచేస్తూ బ్యారికేడింగ్, క్యూ లైన్లు, వాటర్‌ప్రూఫ్ షెడ్లు, టెంట్లు, పారిశుధ్యం, మొబైల్ టాయిలెట్లు, తాగునీరు, నిరంతర విద్యుత్ సరఫరా, పబ్లిక్ అడ్రస్ సిస్టమ్, అవగాహన ప్రచారం, అదనపు బస్సు సర్వీసులు, అగ్నిమాపక భద్రత తదితర ఏర్పాట్లు పటిష్టంగా చేపట్టాలని సూచించారు.

**మంత్రి వాకిటి శ్రీహరి..** 1847లో బత్తిని వీరన్న గౌడ్ ప్రారంభించిన ఈ చేప ప్రసాదం పరంపర 179 సంవత్సరాలుగా ప్రజల విశ్వాసంతో కొనసాగుతుండటం విశేషమన్నారు. ఇటువంటి సాంప్రదాయాలను పరిరక్షించడం అందరి బాధ్యత అని పేర్కొన్నారు. భారీ సంఖ్యలో వచ్చే ప్రజలను దృష్టిలో ఉంచుకొని నాణ్యమైన చేపలను తగిన స్థాయిలో అందుబాటులో ఉంచాలని, అదనపు నిల్వ కూడా సిద్ధంగా ఉంచాలని ఫిషరీస్ అధికారులను ఆదేశించారు. కార్యక్రమం అనంతరం కూడా పరిశుభ్రత చర్యలు సమర్థంగా చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

**మంత్రి అజారుద్దీన్..** దేశ విదేశాల నుంచి వివిధ ప్రాంతాలు, మతాలు, వర్గాలకు చెందిన ప్రజలు విశ్వాసంతో ఈ కార్యక్రమానికి వస్తారని, ఇది అందరి కార్యక్రమమని అన్నారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అధికారులు తమ బాధ్యతలను నిబద్ధతతో నిర్వర్తించాలని సూచించారు. సమావేశంలో టీజీఎస్ ఆర్టీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రాజశేఖర్, హైదరాబాద్ రీజినల్ మేనేజర్ సుధా పరిమళ, జాయింట్ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ రమేష్, ప్రాంతీయ సమాచార అధికారి రాములు, ఆర్ అండ్ బీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మనోహర్, జిల్లా రెవెన్యూ అధికారి శ్రీధర్, హైదరాబాద్ ఆర్డీవో రామకృష్ణ, అగర్వాల్ సమాజ్, జైస్వాల్ సమాజ్, ఎగ్జిబిషన్ సొసైటీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



## విశ్వానికి, మనకు ఉన్న బంధం ఇదే... సైన్స్ చెప్పే సత్యాలు!

విజ్ఞాన శాస్త్రం అంటే కేవలం వాస్తవాలు, సూత్రాలు, సమీకరణాలు మాత్రమేనా? అది జీవితంలోని లోతైన అనుభూతులకు, భావోద్వేగాలకు దూరంగా ఉంటుందా? చాలామంది ఇలాగే భావిస్తారు. కానీ, ఇది పూర్తిగా నిజం కాదంటున్నారు శాస్త్రవేత్త, రచయిత లారెన్స్ రిఫ్కిన్. 'సైంటిఫిక్ అమెరికన్' గెస్ట్ బ్లాగ్‌లో ఆయన రాసిన 'విజ్ఞానం యొక్క 10 అద్భుతాలు' అనే వ్యాసం, మన ఆలోచనా విధానాన్ని మార్చేలా ఉంది.

# భద్రాద్రిని దర్శంచుకున్న తుమ్మల

గురువారం ఉదయం ఆలయానికి చేరుకున్న మంత్రికి ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో ప్రత్యేక స్వాగతం పలికారు. శ్రీ సీతారామచంద్ర స్వామికి మంత్రి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తుమ్మల నాగేశ్వరరావు మంత్రిగా తొలిసారి ఎన్టీఆర్ క్యాబినెట్‌లో ప్రమాణ స్వీకారం చేసి నేటికి నలభై ఏళ్ళు పూర్తి అయ్యాయి. 1986 మే 14 తేదీన తుమ్మల మంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. దర్శనానంతరం తుమ్మల మీడియాతో మాట్లాడుతూ.. శ్రీరాముడు అంటే భద్రాచలం అనేలా భక్త రామదాసు రామాలయం పునఃనిర్మాణం చేశారన్నారు. పూజ్యులు ఎన్టీఆర్ పాలనలో భద్రాచలం రామాలయం అభివృద్ధి చేసే భాగ్యం దక్కిందని తెలిపారు. రూ.351 కోట్లతో రామాలయం పునరాభివృద్ధి పనులకు సీఎం రేవంత్ రెడ్డి భూమి పూజ చేశారన్నారు. నలభై ఏళ్ల రాజకీయ ప్రస్థానంలో భద్రాద్రి రాముని ఆశీస్సులు ఎప్పుడూ ఉన్నాయన్నారు. భద్రాచలం ప్రాంతం నుంచి తన రాజకీయ ప్రస్థానం ప్రారంభించినట్లు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు.

# జిన్‌పింగ్‌పై ట్రంప్ ప్రశంసలు

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, చైనా అధినేత జిన్‌పింగ్ మధ్య గురువారం బీజింగ్‌లో ఉన్నత స్థాయి సమావేశం ప్రారంభమైంది. ఈ సందర్భంగా ఇరు దేశాల బృందాలను ఉద్దేశించి మాట్లాడిన అధ్యక్షుడు ట్రంప్ చైనా అధినేతపై ప్రశంసలు కురిపించారు. జిన్‌పింగ్‌ను కలవడం తనకు గౌరవమని, ఆయన తనకు మంచి స్నేహితుడని కొనియాడారు. ఇరు దేశాలకు అద్భుతమైన భవిష్యత్తు ఉందని వ్యాఖ్యానించారు. 'మా మధ్య మంచి సంబంధాలు ఉన్నాయి. పొరపొచ్చాలు వచ్చినప్పుడు కూడా మాట్లాడుకుని త్వరగా పరిష్కరించాము. మీరు ఒక గొప్ప నాయకుడు. ఇలా నేను మిమ్మల్ని ప్రశంసించడం కొందరికి నచ్చకపోవచ్చు. కానీ నేను ఉన్నది ఉన్నట్టు చెబుతున్నాను. చైనా, అమెరికాలు కలిసికట్టుగా అద్భుత భవిష్యత్తువైపు అడుగులు వేస్తున్నాయి ' అని ట్రంప్ అన్నారు. ఈ పర్యటన కోసం తాను అమెరికాకు చెందిన అత్యుత్తమ వ్యాపారవేత్తలను తీసుకొచ్చానని కూడా ట్రంప్ చెప్పారు. వారందరికీ చైనా అధినేత అంటే గౌరవమని చెప్పారు. ఇదే అతిపెద్ద శిఖరాగ్ర సమావేశమని కూడా వ్యాఖ్యానించారు. ఇక ఈ సమావేశాల ప్రారంభంలో చైనా అధినేత జిన్‌పింగ్ మాట్లాడుతూ ఇరు దేశాల మధ్య సహకారం ఉండాలని అభిలషించారు. చైనా-యూఎస్ బంధం స్థిరంగా ఉండాల్సిన ఆవశ్యకత గురించి కూడా మాట్లాడారు. ప్రస్తుతం ప్రపంచం దృష్టి తమ రెండు దేశాలపైనే ఉందని అన్నారు. గత శతాబ్దంలో చూడని మార్పులు ప్రస్తుతం జరుగుతున్నాయని చెప్పారు. అంతర్జాతీయంగా అల్లకల్లోల పరిస్థితులు ఉన్నాయని, ప్రపంచం నాలుగు రోడ్ల కూడలిలో ఉందని అభిప్రాయపడ్డారు. చైనా, యూఎస్‌లు తమ దౌత్య బంధంలో కొత్త అధ్యాయాన్ని ప్రారంభించాలని కూడా వ్యాఖ్యానించారు. రెండు రోజుల పాటు జరగనున్న ఈ శిఖరాగ్ర సమావేశంలో ఎన్‌విడియా సంస్థ సీఈఓ జెన్సన్ హువాంగ్, టెస్లా అధినేత ఎలాన్ మస్క్, యాపిల్ సీఈఓ టిమ్ కుక్ పాల్గొంటున్నారు. ద్వైపాక్షిక వాణిజ్యం, ఇరాన్ యుద్ధం, టెక్నాలజీతో పాటు తైవాన్ అంశంపై కూడా చర్చించేందుకు ట్రంప్ చైనాలో పర్యటిస్తున్నారు. వ్యవసాయ ఉత్పత్తులు, ప్యాసింజర్ విమానాలను చైనాకు మరింతగా ఎగుమతి చేసేలా ఒప్పందం కుదుర్చుకునేందుకు ట్రంప్ ప్రయత్నిస్తున్నారు.

# సీఎం విజయ్ కీలక నిర్ణయం..

తమిళనాడులోని ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లకు ముఖ్యమంత్రి విజయ్ ప్రభుత్వం గురువారం శుభవార్త అందించింది. వారి కరవు భత్యాన్ని (డీఏ) 2 శాతం పెంచుతూ కీలక నిర్ణయం తీసుకుంది. దీంతో డీఏ 58 శాతం నుంచి 60 శాతానికి పెరిగింది. ఈ నిర్ణయం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా సుమారు 16 లక్షల మందికి ప్రయోజనం చేకూరనుంది. కేంద్ర ప్రభుత్వం తమ ఉద్యోగులకు డీఏను 58 శాతం నుంచి 60 శాతానికి పెంచిన నేపథ్యంలో, అదే ప్రయోజనాన్ని రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు కూడా వర్తింపజేస్తున్నట్లు ప్రభుత్వం ఒక అధికారిక ప్రకటనలో తెలిపింది. ఈ పెంపు 2026 జనవరి 1 నుంచే వర్తిస్తుందని స్పష్టం చేసింది. ఈ డీఏ పెంపు వల్ల రాష్ట్ర ఖజానాపై ఏటా సుమారు రూ. 1,230 కోట్ల అదనపు భారం పడనుందని అధికారులు అంచనా వేశారు. అయినప్పటికీ, ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్ల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు ప్రభుత్వం పేర్కొంది. ప్రజా సంక్షేమ పథకాల అమలులో ఉద్యోగుల పాత్ర కీలకమని ముఖ్యమంత్రి విజయ్ నేతృత్వంలోని ప్రభుత్వం ఈ సందర్భంగా గుర్తు చేసింది. ప్రభుత్వ తాజా నిర్ణయంపై ఉద్యోగ సంఘాలు, పెన్షనర్ల సంఘాలు హర్షం వ్యక్తం చేశాయి. పెరుగుతున్న ద్రవ్యోల్బణం, జీవన వ్యయాల నుంచి ఇది కొంత ఉపశమనం కలిగిస్తుందని వారు అభిప్రాయపడ్డారు. పెంచిన డీఏ, బకాయిల చెల్లింపునకు సంబంధించి ప్రభుత్వం త్వరలో పూర్తిస్థాయి ఉత్తర్వులు జారీ చేయనుంది.

# ఉత్తర్‌ప్రదేశ్‌లో గాలివాన బీభత్సం..

అధికారిక లెక్కల ప్రకారం ప్రయాగ్‌రాజ్‌లో అత్యధికంగా 16 మంది మరణించారు. భదోహీలో 15 మంది, మీర్జాపూర్‌లో 10 మంది, ఫతేపూర్‌లో 9 మంది, హర్దోయిలో ఇద్దరు, కాన్పూర్ దేహత్, కౌశాంబి జిల్లాల్లో ఒక్కొక్కరు చొప్పున ప్రాణాలు కోల్పోయారు. ప్రయాగ్‌రాజ్‌లోని హండియా, ఫూల్‌పూర్, సోరావ్, మేజా ప్రాంతాల్లో నష్టం తీవ్రంగా ఉంది. నగరంలోని పలు ప్రధాన రహదారులపై చెట్లు కూలిపోవడంతో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడింది. పవిత్ర త్రివేణి సంగమం వద్ద యాత్రికుల కోసం ఏర్పాటు చేసిన గుడిసెలు సైతం గాలి ధాటికి ధ్వంసమయ్యాయి. భదోహీ జిల్లాలో పరిస్థితి అత్యంత దయనీయంగా మారింది. సాయంత్రం 5 గంటల సమయంలో వాతావరణం ఒక్కసారిగా మారిపోయి, దట్టమైన ధూళి తుపానుతో చీకట్లు అలుముకున్నాయి. బలమైన గాలులకు ఇళ్ల పైకప్పులు, సోలార్ ప్యానెళ్లు కొట్టుకుపోయాయి. సురియావాన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఖర్గసేన్‌పూర్ గ్రామంలో ఒకే కుటుంబానికి చెందిన తల్లి, ఆమె ముగ్గురు కుమార్తెలు చెట్టు కూలిన ఘటనలో మరణించడం పెను విషాదాన్ని నింపింది. బుదౌన్ జిల్లాలోనూ తుపాను తీవ్ర నష్టాన్ని కలిగించింది. బిసోలి పోలీస్ స్టేషన్ పరిధిలో ఓ గుడిసె గోడ కూలి మౌసమి (10), రజని (9) అనే ఇద్దరు బాలికలు మృతి చెందారు. మరో ఘటనలో, తన తండ్రికి భోజనం తీసుకెళ్తున్న అన్షుల్ శర్మ (22) అనే యువకుడిపై చెట్టు విరిగిపడటంతో అక్కడికక్కడే మరణించాడు. ఓ ట్రక్కు డ్రైవర్ కూడా ఇలాంటి దుర్ఘటనలోనే ప్రాణాలు విడిచాడు.

తుపాను ప్రభావిత ప్రాంతాల్లో సహాయక బృందాలు రంగంలోకి దిగాయి. అయితే, మొబైల్ నెట్‌వర్క్‌లు దెబ్బతినడంతో సహాయక చర్యలకు ఆటంకాలు ఎదురవుతున్నాయని అధికారులు తెలిపారు. నష్టం అంచనా ఇంకా కొనసాగుతుండటంతో మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దెబ్బతిన్న విద్యుత్, రవాణా వ్యవస్థలను పునరుద్ధరించే పనులు కొనసాగుతున్నాయి.

# చివరిగింజ వరకు కొంటాం

తమ ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని వెల్లడించారు. బిహార్, పశ్చిమబెంగాల్ నుంచి ఎక్కువగా హమాలీలు తెలంగాణకు వస్తారని చెప్పుకొచ్చారు. ఇటీవలే పశ్చిమబెంగాల్‌లో ఎన్నికలు జరగడం వల్ల హమాలీల కొరత ఏర్పడిందని తెలిపారు. కేవలం ధాన్యం తరలించడానికి లారీలు, డీసీఎంలు ఏర్పాటు చేయాలని అన్నిజిల్లాల కలెక్టర్‌లకు మంత్రి ఉత్తమ్ ఆదేశాలు జారీచేశారు.

## పొదుపు మంత్రంపై మహా సిఎం వినూత్న ప్రయోగం

పశ్చిమాసియా సంక్షోభంతో ప్రధాని నరేంద్ర మోదీ పొదుపు మంత్రం పాటిస్తున్న సంగతి తెలిసిందే. పెట్రోల్, గ్యాస్, డీజిల్ వినియోగాన్ని తగ్గించాలని ఇటీవల భారతదేశ ప్రజలకు ప్రధాని పిలుపునిచ్చారు. ఎన్డీయే పాలిత రాష్ట్రాలు మోదీ పిలుపును ఆహ్వానించాయి. ఈ మేరకు ముఖ్యమంత్రులు, మంత్రులు తమ కాన్వాయ్‌ల సంఖ్యను తగ్గించుకుంటున్నారు. ఈ నేపథ్యంలో మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ ఒక అడుగు ముందుకేసి సంచలన నిర్ణయం తీసుకున్నారు. తన కార్ల కాన్వాయ్‌కి బదులుగా ద్విచక్రవాహనాలను ఎంచుకున్నారు. గురువారం మహారాష్ట్ర శాసన మండలికి కొత్తగా ఎన్నికైన సభ్యుల ప్రమాణ స్వీకారోత్సవం జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరయ్యేందుకు ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ ద్విచక్రవాహనంపై బయలుదేరారు. తన అధికారిక నివాసం నుంచి రాయల్ ఎన్‌ఫీల్డ్ బైక్‌పై విధాన భవన్‌కు వెళ్లారు. సీఎంతో పాటు మంత్రి ఆశిష్ షెలార్, భద్రతా సిబ్బంది కూడా ద్విచక్రవాహనాలపై శాసన మండలికి చేరుకున్నారు. దీనికి సంబంధించిన ఫొటోలు, వీడియోలను ఎక్స్ వేదికగా ఫడ్నవీస్ పోస్టు చేశారు. 'ప్రధాని మోదీ పిలుపు మేరకు పొదుపు చర్యల్లో భాగంగా దేశం కోసం ఇది నా వంతు సహకారం. ప్రతి ఒక్కరూ దేశం కోసం తమ జీవనశైలిలో మార్పులు చేసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నా' అంటూ ఆయన పోస్టు చేశారు. కాగా, ప్రపంచ మార్కెట్‌లో ఇంధన ధరలు పెరుగుతున్న నేపథ్యంలో వినియోగాన్ని తగ్గించాలని దేశ ప్రజలకు ప్రధాని మోదీ విజ్ఞప్తి చేశారు. ఈ దిశగా ఆయన తన కాన్వాయ్‌ని 15 నుంచి కేవలం రెండు కార్లకు తగ్గించారు. తాజా కాన్వాయ్‌లో రేంజ్ రోవర్, టయోటా ఫార్చ్యూనర్ మాత్రమే ఉన్నాయి. ప్రధాని పిలుపుతో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్, మంత్రులు కూడా తమ కాన్వాయ్‌ల సంఖ్యను తగ్గించుకున్నారు. మరోవైపు ఢిల్లీ ప్రభుత్వం ఉద్యోగులపై ఆంక్షలు విధించింది. ప్రభుత్వ క్వార్టర్ల నుంచి కార్యాలయాలకు వెళ్లేందుకు మెట్రోస్టేషన్ల మీదుగా ప్రత్యేక షటిల్ బస్సులను వినియోగించాలని తెలిపింది.

## కమలాపూర్ మోడల్ స్కూల్‌లో ఇంటర్ ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం



**కమలాపూర్, మే 14 సూర్య న్యూస్ :** హనుమకొండ జిల్లా కమలాపూర్ మండల కేంద్రంలోని తెలంగాణ మోడల్ స్కూల్ & జూనియర్ కళాశాలలో 2026-27 విద్యా సంవత్సరానికి ఇంటర్ మొదటి సంవత్సరం ప్రవేశాలకు దరఖాస్తులు కోరుతున్నట్లు ప్రిన్సిపాల్ జి. అనిత తెలిపారు. అర్హులైన విద్యార్థులు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. మే 13 నుండి మే 25, 2026 వరకు తేది వరకు దరఖాస్తు చేసుకోవలని తెలిపారు. వెబ్‌సైట్ ద్వారా అప్లయ్ చేసుకోవలని తెలిపారు. మే 27న సర్టిఫికెట్ల వెరిఫికేషన్ ,మే 28 నుండి మే 30 వరకు అడ్మిషన్లు ప్రారంభం అవుతుందన్నారు. పదో తరగతి మార్కుల మెరిట్, ప్రభుత్వ రిజర్వేషన్ నిబంధనల ప్రకారం సీట్ల కేటాయింపు జరుగుతుందని తెలియజేశారు. ఆంగ్ల మాధ్యమంలో ఉచిత విద్యా బోధన, ఉచిత పాఠ్యపుస్తకాలు నోట్‌బుక్‌ల అందజేస్తామన్నారు. ఈఏపిసిఈటి / నీట్ పోటీ పరీక్షలకు ప్రత్యేక కోచింగ్, ఫిజిక్స్ వల్లా, ఖాన్ అకాడమీ వంటి డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌ల ద్వారా బోధన అందజేస్తారు అని తెలిపారు. అంతేకాకుండా వృత్తి విద్యా కోర్సులు మీడియా & ఎంటర్‌టైన్‌మెంట్, ఫ్యాషన్ డిజైనింగ్. వంద మంది విద్యార్థినులకు ఉచిత హాస్టల్ సౌకర్యం కల్పిస్తున్నట్లు తెలిపారు . పోస్ట్ మెట్రిక్ స్కాలర్‌షిప్‌లు , సహ పాఠ్య కార్యక్రమాలు. ఉత్తమ విద్యతో పాటు ఉజ్వల భవిష్యత్తును అందించే ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపాల్ కోరారు.

# ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య



**అదనపు కలెక్టర్ భాస్కరరావు**

**100 శాతం హాజరు నమోదైన విద్యార్థులు తల్లిదండ్రులకు ఘనసన్మానం**

**తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలి**

**వచ్చే విద్యా సంవత్సరం నుంచి అల్పాహారం**

**యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో మే 14 సూర్యా న్యూస్** ప్రభుత్వ పాఠశాలలలో నాణ్యమైన విద్యను అందిస్తున్నందున విద్యార్థులను బడిలో చేర్పించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు తెలిపారు. గురువారం భువనగిరి మండలం అనంతారం ఉన్నత పాఠశాలలో జరిగిన తల్లిదండ్రుల సమావేశానికి మెగా పీటీమ్ ) ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. నాణ్యమైన విద్యను అందిస్తున్న ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థులను చేర్పించాలని జిల్లా అదనపు కలెక్టర్ పిలుపునిచ్చారు. విద్యా వారోత్సవాలలో భాగంగా పదవ తరగతిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను, 100 శాతం హాజరు నమోదు చేసిన విద్యార్థులు వారి తల్లిదండ్రులను ఘనంగా సన్మానించారు. అదేవిధంగా విద్యాశాఖ జాయింట్ డైరెక్టర్ మదన్మోహన్, బొమ్మలరామారం మండలం నాగినేనిపల్లిలో జరిగిన తల్లిదండ్రుల సమావేశానికి(మెగా పీటీమ్ )ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. విద్యార్థుల కోసం ప్రభుత్వం వచ్చే విద్యా సంవత్సరం నుంచి అల్పాహారాన్ని అందించడంతో పాటు, ఇంటర్మీడియట్ వరకు ఉచిత మధ్యాహ్న భోజనం అందించనున్నదని ఆయన అన్నారు. జిల్లా విద్యాశాఖాధికారి శ్రీ కందుల సత్యనారాయణ మాట్లాడుతూ, యాదగిరిగుట్ట మండలం మాసాయిపేట ఉన్నత పాఠశాలలో ఉత్తమ ఫలితాలు వస్తున్న ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థులను చేర్పించాలని తల్లిదండ్రులు, ప్రజా ప్రతినిధులను కోరారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను, వారి తల్లిదండ్రులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మెగా పీటీమ్ లలో అధికారులు, ప్రజా ప్రతినిధులు, జిల్లా సెక్టోరియల్ అధికారులు పెసరు లింగారెడ్డి, షేక్ జానీ అఫ్జన్, సీ. హెచ్. రాధ, మండల విద్యాధికారులు, ప్రధానోపా ధ్యాయులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రతి కుటుంబ వివరాలను తప్పనిసరిగా నమోదు చేయాలి

**అదనపు కలెక్టర్ భాస్కరరావు**

**ఇంటింటికి వెళ్లి కుటుంబ వివరాలు సేకరించాలి**

**ప్రజలు జనగణనకు సహకరించాలి**



**యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో మే 14 సూర్య న్యూస్** జనగణన2027 గృహగణన కార్యక్రమంలో భాగంగా ప్రతి కుటుంబానికి సంబంధించిన వివరాలను ఖచ్చితంగా నమోదు చేయాలని యాదాద్రి భువనగిరి జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు తెలిపారు. గురువారం అనంతారం గ్రామంలో సూపర్వైజర్లు, ఎన్యూమరేటర్లు నిర్వహిస్తున్న గృహగణన సర్వేను ఆయన ప్రత్యక్షంగా పరిశీలించారు. ఇంటింటికి వెళ్లి వివరాల నమోదు ప్రక్రియ, హౌస్ లిస్టింగ్ విధానం, కుటుంబాల వివరాల సేకరణ తదితర అంశాలను పరిశీలించి సిబ్బందికి అవసరమైన సూచనలు చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, జనగణన 2027 అత్యంత కీలకమైందని తెలిపారు. సర్వే నిర్వహిస్తున్న ఎన్యూమరేటర్ల జనగణన నమోదు చేసేటప్పుడు తప్పులు లేకుండా నమోదు చేయాలన్నారు. అందువల్ల ప్రజలు తమ కుటుంబ సభ్యుల వివరాలను సరైన విధంగా అందించి సహకరించాలని కోరారు. అధికారులు, ప్రజల సమన్వయంతో జనగణన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# కల్తీ ఆహారం అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలి



**అదనపు కలెక్టర్ భాస్కరరావు**

**రెసిడెన్షియల్ విద్యార్థులకు వంట మనుషులకు ఆరోగ్య పరీక్షలు చేయించాలి**

**గర్భిణీ స్త్రీలకు అందించే గుడ్లు ముడి సరుకుల నాణ్యతపై తనిఖీలు నిర్వహించాలి**

**కల్తీ పాలపై ఆహార భద్రత అధికారులు పోలీసులు జాయింట్ గా యాక్షన్ తీసుకోవాలి - సేంద్రీయ వ్యవసాయాన్ని ప్రోత్సహించాలి**

**యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో మే 14 సూర్య న్యూస్** జిల్లాలో ఆహార కల్తీని అరికట్టేందుకు చర్యలు చేపట్టాలని యాదాద్రి భువనగిరి జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం తన ఛాంబర్ లో ఆహార భద్రతపై జిల్లా స్థాయి కమిటీ సమావేశం అదనపు కలెక్టర్ భాస్కర్ రావు అధ్యక్షతన జిల్లా ఆహార పరిరక్షణడెసిగ్నేటెడ్ ఆఫీసర్ పి. స్వాతి ఆధ్వర్యంలో జిల్లా స్థాయి ఆహార భద్రత సలహా కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రజారోగ్యం, ఆహార నాణ్యత, కల్తీ నివారణపై పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. జిల్లాలోని ప్రభుత్వ రెసిడెన్షియల్ విద్యాసంస్థలు, హాస్టళ్లలో ఆహారాన్ని వండే సిబ్బందికి తక్షణమే ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. వంట చేసే వారు ఆరోగ్యంగా ఉన్నప్పుడే విద్యార్థులకు సురక్షితమైన ఆహారం అందుతుందని ఆయన పేర్కొన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు పంపిణీ చేసే గుడ్లు, ఇతర ముడి సరుకుల నాణ్యతను ఎప్పటికప్పుడు తనిఖీ చేయాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా గుడ్ల నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ పడకూడదని స్పష్టం చేశారు. జిల్లాలో ప్రస్తుతం ప్రధాన సమస్యగా మారిన పాల కల్తీపై ఆహార భద్రత అధికారులు, పోలీస్ అధికారులతో కలిసి జాయింట్ రైడ్స్ (ఉమ్మడి దాడులు) నిర్వహించి, కల్తీకి పాల్పడే వారిపై కఠినమైన కేసులు నమోదు చేయాలని సూచించారు. చిరు, మీడియం స్కేల్ వ్యాపారులు ఎఫ్ఎస్ఎస్ఏఐ లైసెన్స్ పొందాలని, వారికి అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. సేంద్రీయ వ్యవసాయాన్ని ప్రోత్సహించాలని, కూరగా యలు, పండ్ల సాగుకై పెస్టిసైడ్స్ వాడకం తగ్గించాలని తెలిపారు. ఆహార భద్రత నియమిత అధికారి పి. స్వాతి మాట్లాడుతూ, జిల్లాలో ఆహార కల్తీని అరికట్టేందుకు తమ బృందం నిరంతరం శ్రమిస్తుందని, నిబంధనలు పాటించని వ్యాపారులపై భారీ జరిమానాలు విధిస్తామని, క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి మనోహర్, జిల్లా విద్యాశాఖ అధికారి సత్యనారాయణ, జిల్లా సంక్షేమ అధికారి నరసింహారావు, భువనగిరి రూరల్ సిఐ చంద్రబాబు, పలు శాఖల జిల్లా అధికారులు, సలహా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



## బాల సదన్ ను సందర్శించిన ప్రధాన సీనియర్ సివిల్ జడ్జి ఉషశ్రీ

**బాలికల మానస ఉల్లాసానికి ఆటలు ఆడిపించాలి**

**ఆటలు పాటలు డ్రాయింగ్ పెయింటింగ్ వ్యాయామం యోగ వాటిపై శిక్షణ ఇవ్వాలి**

**బాలికల వేసిన డ్రాయింగ్ చూసి ప్రశంసలు**



**యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో మే 14 సూర్య న్యూస్** యాదాద్రి భువనగిరి జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ అధ్యక్షులు, జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎ.జయరాజు వారి సూచనల మేరకు భువనగిరి ప్రధాన సీనియర్ సివిల్ జడ్జి, ఇన్చార్జి కార్యదర్శి యం. ఉషశ్రీ భువనగిరిలోని బాలసదన్ ను గురువారం సందర్శించారు. బాలసదన్ లో ఉన్న బాలికలతో ముఖాముఖి జరిపి వారికి కల్పిస్తున్న వసతులను అడిగి తెలుసుకున్నారు. ఈ వేసవి కాలంలో ఆటలు, పాటలు, డ్రాయింగ్, పెయింటింగ్, వ్యాయామం, యోగా మొదలగు అంశాలపై బాలికలకు తగు శిక్షణ ఇవ్వాలని వారి మానసిక ఉల్లాసానికి తగిన ఆటలు నేర్పించాలని, వారి ఆరోగ్యం పై తగిన శ్రద్ధ చూపే విధంగా పర్యవేక్షించాలని తగు సూచనలు చేశారు, బాలసదన్ లోని బాలికలు వేసిన డ్రాయింగ్స్ చూసి అభినందనలు తెలియచేసారు. ఈ కార్యక్రమంలో బాలికలు, బాలసదన్ సిబ్బంది పాల్గొన్నారు.

## దాన్యం దిగుమతులు జాప్యం చేయొద్దు



**వలిగొండ మే 14 సూర్య న్యూస్:** కొనుగోలు కేంద్రాల నుండి రైస్ మిల్లులకు రవాణా చేసిన దాన్యం లారీలను వెంటనే దిగుమతులు చేసుకోవాలని స్థానిక ఎంపిడిఓ జలంధర్ రెడ్డి అన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు గురువారం ఆయన మండల పరిధిలోని నాగారం వాసవి రైస్ మిల్లు, నర్సాపురం లోని న్యూ బాలాజీ రైస్ మిల్లులలను ఆయన సందర్శించి మాట్లాడుతూ ప్రతి రోజు కొనుగోలు కేంద్రాల నుండి వచ్చిన దాన్యం లారీలను కోర్రీలు పెట్టకుండా వెంట వెంటనే దిగుమతులు చేసుకోవాలని, ప్రభుత్వం కేటాయించిన సరకు పూర్తి అయ్యే వరకు దిగుమతులు నిలిపి రైతులను ఇబ్బందులకు గురి చేయొద్దని అన్నారు.

## భువనగిరిలోని 23 వ వార్డులో జనగణన

**బర్రె జహంగీర్**



**యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో మే 14 సూర్య న్యూస్** భువనగిరి మున్సిపల్ లోని 23వ వార్డులో కేంద్ర ప్రభుత్వం జన గణన లో భాగంగా గురువారం గృహ గణన చేపట్టారని భువనగిరి మున్సిపల్ మాజీ చైర్మన్ బర్రె జహంగీర్ తెలిపారు. వార్డును 3 సర్కిల్ గా చేయటంతో ముగ్గురు ఎన్యుమరేటర్లు కు ఒక్కొక్కరికి 150 గృహాలు వచ్చాయని జహంగీర్ తెలిపారు. ఈ గృహ గణన జూన్ 9 వరకు పూర్తి చేయాలని, ప్రస్తుతం హౌస్ మ్యాపింగ్ పూర్తి చేయబడినదన్నారు. ఒక్కొక్క ఇంటికి హెచ్ఎల్ ఓ యాప్ ద్వారా సర్వే చేయడం జహంగీర్ పరిశీలించారు.

## దాన్యం కొనుగోళ్లు వేగజవంతం చేయాలి



**వలిగొండ మే 14 సూర్య న్యూస్:** ప్రభుత్వం దాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలని మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి అన్నారు. గురువారం ఆయన బి ఆర్ ఎస్ నాయకులతో కలిసి మండలకేంద్రశీలోని వ్యవసాయ మార్కెట్ లో ఏర్పాటుచేసిన దాన్యం కొనుగోలు కేంద్రం, లింగరాజుపల్లి దాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించి రైతులతో మాట్లాడుతూ రైతులు ఆరుకాలం కష్ట పడి పండించిన దాన్యం కొన్ని రోజులుగా కొనుగోలు కేంద్రాలలో నిల్వ చేసి కొనుగోళ్లు కాకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని. వాతావరణం అనుకుంలించక అకాల వర్షం కురిస్తే కొనుగోలు కేంద్రాలలోని దాన్యం తడిస్తే మరీ ఇబ్బందులు ఎదురైవుతాయని, రైతుల కళ్ళల్లో నీరు కన్పిస్తుందని అన్నారు. లారీల సమస్య అధికంగా ఉందని, లోడుచేసి మిల్లు వద్దకు పంపిన లారీలను మిల్లు యజమానులు కోర్రీలతో కట్టింగులు చేసి ఆలస్యంగా దిగుమతి చేస్తున్నారని, అధికారులు మిల్లు యజమానులు కుమ్మక్కాయ్ అధిక తుకాలు 41 కే జి బదులు 42 కే జి లు తుకాలు వేస్తున్నారని అధికారులు వెంటనే నిబంధనల ప్రకారం తుకాలు వేయాలని అన్నారు. ప్రజాప్రాతినిధులు, అధికారులు స్పందించి మిల్లు యజమానులతో సమీక్షా నిర్వహించి నిబంధనల ప్రకారం తుకాలు చేసి, లారీల సమస్యలు తీర్చి కొనుగోళ్లు వేగవంతం చేయాలని అన్నారు. లేని పక్షంలో రైతులతో కలిసి రోడ్ల పైకి రావసలిసి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వంగాల వెంకన్న గౌడ్, తుమ్మల వెంకట్ రెడ్డి, సురకంటి వెంకట్ రెడ్డి, మొగుళ్ళ శ్రీనివాస్, ముద్దసాని కిరణ్ రెడ్డి, ఎం డి అఫ్రోజ్, వివిధ గ్రామాల సర్పంచులు, మాజీ సర్పంచులు, పార్టీనాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి ఆధ్వర్యంలో దాన్యం కొనుగోలు కేంద్రాలు సందర్శన



**వలిగొండ మే 14 సూర్య న్యూస్:** వలిగొండ మండల పరిధిలోని నాగారం గ్రామంలో ఏర్పాటుచేసిన దాన్యం కొనుగోలు కేంద్రాన్ని బిజెపి నాయకులు గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా స్థానిక తహశీల్దార్ దశరథ తో పలువురు మాట్లాడుతూ రైతులు నెలరోజులుగా దాన్యం కొనుగోలు కేంద్రాలలో నిల్వచేసి ఎండ తీవ్రతకు ఇబ్బందులు పడుతున్నారని, వారి సమస్యలు తెలుసుకొని లారీలు సక్రమంగా సరఫర చేయకపోవడంతో దాన్యం ఎగుమతులు కావడం లేదని, కొనుగోలు కేంద్రాల నుండి ఎగుమతి చేసిన లారీలు మిల్లు యజమానులు తాలు, తరుగు పేరుతో కోర్రీలు పెట్టి దిగుమతి చేయక రైతులను ఇబ్బందులు పెడుతున్నారని, వెంటనే అధికారులు స్పందించి రైతులను ఇబ్బందులకు గురి చేయకుండా కొనుగోళ్లు వేగవంతం చేసి లారీలు సమాకూర్చి మిల్లులకు రవాణా చేసి యజమానులు లారీలు వెంటనే దిగుమతులు చేసుకునే విదంగా చర్యలు తీసుకోవాలని, కొనుగోలు కేంద్రాలా వద్ద ప్రభుత్వ నిబంధనల ప్రకారం తుకాలు చేయాలని, అధిక తుకాలు చేయకుండా కట్టడి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బొల్ల సుదర్శన్, బంధారపు లింగస్వామి, రాజకొండ కృష్ణ, మందుల లక్ష్మి, మంద నరసింహ, మందుల నాగరాజు, మందడి రంజిత్ రెడ్డి, గంగదారి దయాకర్, కొత్త రామచంద్రం యాదవ్, గొలనుకొండ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## ఇక ఫస్టియర్ లోనూ ప్రాక్టికల్స్... తెలంగాణ ఇంటర్ లో కీలక మార్పులు!

ఇంటర్ విద్యా విధానంలో కీలక మార్పులు చేపట్టేందుకు తెలంగాణ ఇంటర్మీడియట్ విద్యామండలి సిద్ధమైంది. 2026-27 ఆర్థిక సంవత్సరం నుంచి కొత్త విధానాన్ని అమలు చేయాలని నిర్ణయించింది. ఫస్టియర్ నుంచి ప్రాక్టికల్స్, ఫైనల్ పరీక్షకు మార్కుల తగ్గింపు వంటి వివిధ మార్పులు చోటుచేసుకోనున్నాయి. విద్యార్థుల్లో ప్రాక్టికల్ నాలెడ్జ్, కాన్సెప్ట్ ఆధారిత అభ్యాసం పెంచడమే లక్ష్యంగా మార్పులు చేసింది. ఇప్పటి వరకు ఇంటర్ సెకండియర్‌లో ప్రాక్టికల్స్ నిర్వహించేవారు. ఇక నుంచి ఫస్టియర్ నుంచే ప్రాక్టికల్స్ ఉంటాయి. ఫిజిక్స్, కెమిస్ట్రీ, బోటనీ, జువాలజీ విభాగాల్లో మొదటి సంవత్సరం విద్యార్థులకు ప్రాక్టికల్స్ నిర్వహిస్తారు. ఫస్టియర్, సెకండియర్‌లలో 15 మార్కుల చొప్పున ప్రాక్టికల్స్ నిర్వహణ ఉంటుంది.

# లారీలో రైస్ మిల్ కు వచ్చిన ధాన్యాన్ని వెంటనే అన్లోడ్ చేయాలి





**జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి**

**తగినంత మంది హమాలీలను నియమించుకోవాలి**

**ధాన్యం కాంటా వేసిన వెంటనే బిల్లుకు తరలించాలి**

**ఏరోజు వచ్చిన ధాన్యాన్ని ఆ రోజే దిగుమతి చేసుకోవాలి**

**రైతులకు ఇబ్బంది కలిగిస్తే సహించేది లేదు**

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో మే 14 సూర్య న్యూస్ రైస్ మిల్లుల వద్ద ధాన్యం లోడ్ తో వచ్చిన లారీలు వెంట వెంటనే అన్లోడ్ చేయాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి రైస్ మిల్ వర్గం ఆదేశించారు.గురువారం చౌటుప్పల్ మండలం అంకిరెడ్డి గూడెం మల్లికార్జున రైస్ మిల్లును జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి, ఎస్పీ అక్షాంక్ష్ యాదవ్ తో కలిసి తనిఖీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రస్తుతం రైస్ మిల్లులో దాన్యం లోడు లారీలు ఎన్ని ఉన్నాయని ఆరా తీశారు. లోడ్ తో వచ్చిన లారీలను ఎప్పటికపుడు అన్లోడ్ చేయాలన్నారు. ప్రతి రోజు ధాన్యం లోడుతో ఎన్ని లారీలు మిల్లుకు వస్తున్నాయి అని అడిగి తెలుసుకున్నారు. ఒక్కో లారీ అన్లోడ్ చేయడానికి ఎంత సమయం పడుతుందని అడిగి తెలుసుకొని వచ్చిన వెంటనే హమాలీలతో అన్లోడ్ చేయించాలన్నారు. ధాన్యం అన్లోడ్ చేయడం కోసం మిల్లులో హమాలీలు సరిపడా ఉన్నారా లేదా అని ఆరా తీసి సరిపడ హమాలీలు లేకపోతే ఎక్కువ మందిని పెట్టుకొని ధాన్యం దిగుమతి చేయాలన్నారు. ఎట్టి పరిస్థితి లోనూ మిల్లుల వద్ద ధాన్యం లోడ్ తో వచ్చిన వాహనాలు ఆగడానికి వీలు లేదన్నారు. ఏ రోజు వచ్చిన లారీ ఆరోజే అన్లోడ్ చేసి పంపించాలన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వెంట వెంటనే లారీలను తిరిగి పంపించాలన్నారు.అనంతరం చౌటుప్పల్ మండల కేంద్రంలోని మార్కెట్ యార్డులో ధాన్యం కుప్పలను కలెక్టర్ అనురాగ్ జయంతి, అదనపు రెవెన్యూ కలెక్టర్ వెంకారెడ్డి పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మార్కెట్ యార్డ్ లో ఇప్పటివరకు ఎంత ధాన్యం వచ్చిందని అడిగి తెలుసుకున్నారు. ఇప్పటివరకు ఎంత ధాన్యం కొనుగోలు చేశారు అని అడిగి తెలుసుకొని ప్రతిరోజు తేమశాతం చెక్ చేస్తున్నారా, తేమశాతం వచ్చిన వెంటనే ధాన్యం కాంటా వేయాలని తెలిపారు. కాంటా వేసిన వెంటనే లారీల ద్వారా మిల్లులకు తరలించాలన్నారు. యార్డుకు రోజు ఎన్ని లారీలు వస్తున్నాయి అవి సరిపోతున్నాయా లేదా అదనంగా అవసరం అయితయా అని అడిగారు. తూకం వేసిన ధాన్యం లారీ లేక నిల్వ ఉంచడానికి అవకాశం లేకుండా సరిపడా లారీలు పంపిస్తామన్నారు.ఎట్టి పరిస్థితుల్లో ధాన్యం కొనుగోలు ఆలస్యం కావడానికి వీల్లేదు కొనుగోలు చేసిన ధాన్యం వెంటనే లారీలో లోడ్ చేసి మిల్లులకు తరలించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# యాదాద్రీశుడికి నిత్య పూజలు.

## స్వామివారి నిత్య రాబడి. రూ.29.97 లక్షలు.



యాదగిరిగుట్ట టౌన్ మే 14 సూర్య న్యూస్ :- యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి దివ్య క్షేత్రంలో ఆలయ అర్చకులు నిత్య ఆరాధనలు నిర్వహించారు. గురువారం స్వామివారి దర్శనానికి కుటుంబ సభ్యులతో వచ్చిన భక్తులు శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారిని దర్శించుకున్నారు. అనంతరం ఆలయంలో జరిగే సువర్ణ పుష్పార్చన నిత్య కళ్యాణం వేద ఆశీర్వచనం సాయంత్రం జరిగిన వెండి మొక్కు జోడి సేవలు కొండకిందగల సత్యనారాయణ స్వామి వ్రతాలలో భక్తులు పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు. కొండపైన అనుబంధాలయమైన శ్రీ పర్వత వర్ధిని సమేత శ్రీ రామలింగేశ్వర స్వామి వారిని భక్తులు దర్శించుకుని మొక్కు బడులు చెల్లించుకున్నారు. అనుబంధాలయమైన పాత గుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి ఆలయాన్ని సందర్శించి భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారి నిత్య రాబడిలో భాగంగా గురువారం రోజున రూ.29,97,382,వచ్చినట్టు ఆలయ అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలయ ఉప ప్రధాన అర్చకులు మాధవాచార్యులు, దేవస్థాన సిబ్బంది ,భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# నేడు శ్రీ ఉమామహేశ్వర స్వామి ఆలయంలో లక్ష బిల్వార్చన



రామగిరి మే 14 సూర్య న్యూస్:- రామగిరి మండలం కల్వచర్ల శ్రీ ఉమామహేశ్వర స్వామి ఆలయంలో నేడు కల్వచర్ల గ్రామ చరిత్రలోనే మొట్టమొదటిసారిగా లక్ష బిల్వార్చన మహోత్సవ కార్యక్రమం సర్పంచ్ రేండ్ల శారద ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించనున్నారు.ఈ సందర్భంగా ఆలయంలో ఉదయం 5 గంటల నుండి 10 గంటల వరకు శ్రీ ఉమామహేశ్వర స్వామికి లక్ష బిల్వార్చన పూజలు వైభవంగా నిర్వహించనున్నారు. లక్ష బిల్వాలను ఉదయం 4:45 గంటలకు సర్పంచ్ రేండ్ల శారద నివాసం వద్ద నుండి శ్రీ ఉమామహేశ్వర స్వామి ఆలయం వరకు భాజా భజంత్రీలతో తీసుకువెళ్లనున్నారు. ఈ పవిత్ర కార్యక్రమం శ్రీ ఉమామహేశ్వర స్వామి ప్రధాన అర్చకులు వేదాంత రామ్ శర్మ సారథ్యంలో నిర్వహించబడుతుంది. ఈ కార్యక్రమానికి గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని సర్పంచ్ శారద కోరారు.

# స్వర్ణగిరిలో శ్రీ వేంకటేశ్వర స్వామివారికి తిరుప్పావడ సేవ



**అంగరంగ వైభవంగా శ్రీ వేంకటేశ్వర స్వామి వారి నిత్య కళ్యాణం**

**వైభవంగా శ్రీ స్వామివారి తిరువీధి ఉత్సవం**

**33 కోట్ల దేవతలు కొలువుదీరిన గోపృష్ట దర్శనం**

**సుగంధ భరితమైన పుష్పమాలతో శ్రీవారికి తోమాల సేవ**

**450 కిలోల అన్న ప్రసాదాన్ని శ్రీవారికి నైవేద్యం**

**శ్రీ వెంకటేశ్వర స్వామి వారి మహా అన్న ప్రసాదాన్ని స్వీకరించిన 3000 మంది భక్తులు**

**శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని నైనానందకరంగా దర్శనం చేసుకున్న భక్తులు**

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో మే 14 సూర్య న్యూస్ కలియుగ ప్రత్యక్ష దైవమైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి ప్రాతఃకాలంలో అర్చక స్వాములు సుప్రభాత సేవను భక్తిశ్రద్ధలతో విశేషంగా నిర్వహించారు. అనంతరం శ్రీ మహాలక్ష్మి అమ్మవారు, ముప్పది మూడు కోట్ల దేవతలు కొలువుతీరినట్టి గోపృష్ట దర్శనాన్ని భక్తులకు కల్పించారు. గురువారం శ్రీ వేంకటేశ్వర స్వామివారికి నిత్యారాధన నిమిత్తం అర్చక స్వాములు వేదమంత్రోచ్చారణలతో సువర్ణ బిందె తీర్థమును బంగారు బావి నుండి శ్రద్ధాభక్తులతో తీసుకువచ్చారు. అలంకార ప్రియుడైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి అర్చక స్వాములు మేళతాళ మృదంగ మంగళ ధ్వనుల మధ్య సుగంధ భరితమైన పుష్పమాలలతో తోమాల సేవను నయన మనోహరంగా నిర్వహించారు. శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మణిమయ శోభిత స్వర్ణాభరణాలతో, పరిమళభరిత పుష్పమాలలతో శోభాయమానంగా అలంకరించి, వేయి నామాలతో శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి సహస్రనామార్చన సేవను ఘనంగా నిర్వహించారు.స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దివ్య క్షేత్రంలో లోక కళ్యాణం కోసం అర్చక స్వాములు శ్రీ సుదర్శన నారసింహ హవనాన్ని భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు.కలియుగ ప్రత్యక్ష దైవమైన స్వర్ణ గిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దివ్య క్షేత్రంలో సకల ప్రాణికోటికి ఆహార కొరత లేకుండా ఉండడం.స్వామివారికి జరిపే అన్నకూటోత్సవాన్నే తిరుప్పావడ అంటారు. ప్రతి గురువారం నైవేద్య సమయంలో తిరుప్పావడ జరుగుతుంది. అప్పుడు 450 కిలోల అన్నప్రసాదాన్ని, లడ్డు,వడ,తదితర పిండివంటలను శ్రీవారికి నైవేద్యం చేస్తారు. వేదమంత్రోచ్చారణలతో అర్చించి కర్పూరమంగళ హారతులు సమర్పించారు. విశ్వేశ్వరుడైన శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి పట్టు పీతాంబరాలు ధరింపజేసి, సుగంధ భరిత పుష్పమాలలతో అలంకరించి అర్చక స్వాములు స్వామివారి నిత్య కళ్యాణ మహోత్సవాన్ని శ్రీవారి వైభవోత్సవ మండపంలో వేదమంత్రాలతో మంగళ ధ్వనుల మధ్య అంగరంగ వైభవంగా నిర్వహించారు. భక్తులు శ్రీ స్వామివారి కల్యాణ మహోత్సవాన్ని తిలకించి ఆనంద పరవశులైనారు. ప్రతిరోజు స్వర్ణగిరి దివ్య క్షేత్రంలో అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడి అన్న ప్రసాద వితరణలో భాగంగా 3,000 మంది భక్తులు నిత్యాన్న ప్రసాదాన్ని స్వీకరించారు.



ఆదిమధ్యాంతరహితుడైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మాడవీధులలో శోభాయమానంగా ఊరేగిస్తూ, భక్తుల గోవింద నామస్మరణలతో, మేళతాళ మృదంగ మంగళ ధ్వనుల మధ్య శ్రీ స్వామివారి తిరువీధి ఉత్సవ సేవను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు.తిరువీధి ఉత్సవ సేవ అనంతరం శ్రీ వేంకటేశ్వర స్వామి వారు దేదీప్యమానంగా వెలుగుతున్న సహస్రదీప కాంతుల మధ్య ఊయలలో ఆసీనులై భక్తులకు దర్శనమిచ్చారు. అర్చక స్వాములు వేదమంత్రోచ్చార ణలతో శ్రీ స్వామివారిని అర్చించి కర్పూర మంగళహారతులు సమర్పించారు. భక్తులు నయనానందకరంగా శ్రీ స్వామివారిని దర్శించుకున్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో తల్లిదండ్రుల సమావేశం



రామగిరి మే 14 సూర్య న్యూస్:- రామగిరి మండలం కల్వచర్ల ప్రభుత్వ పాఠశాలలో గురువారం నిర్వహించిన తల్లిదండ్రుల ప్రత్యేక సమావేశంలో సర్పంచ్ రేండ్ల శారద పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాల్లో ప్రభుత్వ పాఠశాలలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలు విద్యార్థుల భవిష్యత్తుకు బలమైన పునాది వేస్తాయన్నారు.ఈ సందర్భంగా ఇద్దరు విద్యార్థులు సర్పంచ్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలో నూతనంగా అడ్మిషన్ తీసుకున్నారు. గ్రామంలో "గుడి బడి" సమాజ అభివృద్ధిలో ప్రముఖ పాత్ర పోషిస్తాయని ఆమె కొనియాడారు. అలాగే ప్రతి తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి నాణ్యమైన విద్య అందించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# 108 అంబులెన్స్ ఆకస్మిక తనిఖీ

## -జిల్లా 108 కోఆర్డినేటర్ జంపాల కుమారస్వామి



రామగిరి మే 14 సూర్య న్యూస్:- రామగిరి, కమాన్ పూర్ మండలాల పరిధిలో సేవలందిస్తున్న కమాన్ పూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో 108 అంబులెన్స్ ను గురువారం జిల్లా కోఆర్డినేటర్ జంపాల కుమారస్వామి ఆకస్మికతనికి నిర్వహించారు. వైద్య పరికరాలు , ఔషధాలు పనితీరు, పలు రికార్డులను పరిశీలించి సంతృప్తి చెందారు. ఎమర్జెన్సీ కేస్ వచ్చిన వెంటనే స్పందించాలని, సమయస్ఫూర్తి పాటించాలన్నారు. రోడ్డు ప్రమాదాలు గానీ, గర్భిణీలను ప్రసవ సమయంలో, వేసవికాలం సమీపిస్తున్న సమయంలో వాతావరణంలో ఉష్ణోగ్రతలు పెరగడంతో వడ దెబ్బ కేసులు పెరుగుతున్న నేపథ్యంలో 108 సేవలు ప్రజలు అన్ని రకాల ఎమర్జెన్సీలు అంబులెన్స్ వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో 108 అంబులెన్స్ సిబ్బంది ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ పడాల అభిరామ్ గౌడ్, పైలెట్ రాజు పాల్గొన్నారు.

## విశాఖలో మహిళ దారుణ హత్య.. నగల కోసం ఘాతుకం!

విశాఖపట్నంలో బంగారు నగల కోసం మహిళను హత్య చేసిన దారుణ ఘటన చోటు చేసుకుంది. నగరంలోని అక్కయ్యపాలెం పరిధిలో ఈ దారుణం జరిగింది. శ్రీనివాసనగర్‌లో బంగారు ఆభరణాల కోసం 50 ఏళ్ల పార్వతి అనే మహిళను దుండగులు చంపేశారు. ఆమె చేతులు, కాళ్లు కట్టేసి దుండగులు ఈ దారుణానికి ఒడిగట్టారు. బీరువా తాళాలు ఎక్కడున్నాయో చెప్పాలంటూ ఆమెను తీవ్రంగా హింసించారు.

స్థానికుల ద్వారా సమాచారం తెలుసుకున్న ఏసీపీ లక్ష్మణమూర్తి సంఘటన స్థలానికి చేరుకుని పరిశీలించారు. పార్వతి హైదరాబాద్‌లో ఉంటున్నారు. నిన్న రాత్రే ఆమె విశాఖకు వచ్చినట్లు గుర్తించారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# పాఠశాల భవననిర్మాణ పనులను ప్రారంభించిన డిసిసి కార్యదర్శి బుద్ధార్తి బుచ్చన్న పటేల్

రామగిరి మే 14 సూర్య న్యూస్:- రామగిరి మండలం బుధవారం పేట(రామయ్య పల్లి)లో ప్రభుత్వ పాఠశాల భవన నిర్మాణ పనులను గురువారం డిసిసి కార్యదర్శి విద్యార్థి బుచ్చన్న పటేల్ ప్రారంభించారు. రాష్ట్ర మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి శ్రీ దుద్దిల్ల శ్రీనుబాబు ఆదేశాల మేరకు డిఎంఎఫ్టి నిధులతో ప్రభుత్వ పాఠశాల అభివృద్ధి కోసం ఒక కోటి 3 లక్ష రూపాయలతో చేపట్టిన నిర్మాణ పనులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణం కల్పించడం కోసం ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి ఎంతో అవసరమని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో విద్యాభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కన్నూరి రవీందర్, స్కూల్ హెడ్మాస్టర్ రామక్రిష్ణ, పంచాయతీరాజ్ డీఈఈ అప్పలనాయుడు, ఏఈ వరలక్ష్మి, పంచాయతీ కార్యదర్శి రాకేష్, వార్డు సభ్యులు బావు స్వరూప కత్తెరసాల, కన్నూరి రాకేష్, చంద్రశేఖర్, కన్నూరి శ్రావణ్, ఎఎంసి డైరెక్టర్ ఆరేల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# స్వర్ణ గిరిని దర్శించుకున్న ఉగ్రవాద వ్యతిరేక సంగం నాయకులు మునీందర్ జీత్ సింగ్ బిట్టా

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో మే 14 సూర్య న్యూస్ భూలోక వైకుంఠంగా విరాజిల్లుతున్న స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానంకు ఈ రోజు ప్రముఖ సామాజిక నాయకుడు, అఖిల భారత ఉగ్రవాద వ్యతిరేక సంఘం జాతీయ ఛైర్మన్, మాజీ ఇండియన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మనిందర్‌జీత్ సింగ్ బిట్టా గురువారం విచ్చేసి శ్రీ స్వర్ణగిరి వేంకటేశ్వర స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా దేవస్థాన అర్చకులు, అధికారులు వారికి పూర్ణకుంభ స్వాగతం పలికి, వేదాశీర్వచనాలతో సత్కరించారు. అనంతరం ఆయన ఆలయ మహాద్వారం, ప్రధాన గర్భాలయం, ఉప ఆలయాలు, యాగశాల, గోశాల, తీర్థ ప్రదేశాలు తదితర పవిత్ర స్థలాలను సందర్శించి క్షేత్ర వైభవాన్ని ఆస్వాదించారు. అలాగే క్షేత్రంలోని దివ్య జలనారాయణ స్వామివారిని దర్శించుకొని ప్రత్యేకంగా ప్రార్థనలు సమర్పించారు. భూలోక వైకుంఠంగా పేరుపొందుతున్న స్వర్ణగిరి క్షేత్ర నిర్మాణ శైలి, ఆధ్యాత్మిక వాతావరణం, నిత్య కైంకర్యాలు, వైష్ణవ ఆగమ సంప్రదాయ పద్ధతిలో నిర్వహించబడుతున్న సేవలను చూసి ఆయన ఆనందం వ్యక్తం చేశారు. దేశంలో ధార్మిక చైతన్యం, సంస్కృతి పరిరక్షణలో ఇటువంటి దివ్యక్షేత్రాలు ముఖ్య పాత్ర పోషిస్తున్నాయని అభిప్రాయపడ్డారు.



# స్నేహమేరా జీవితం..!

-బాల్యమిత్రుని కుమార్తె వివాహానికి పూర్వ విద్యార్థుల ఆర్థిక భరోసా

-గోదావరిఖనిలో 1985-86 సింగరేణి స్కూల్ బ్యాచ్ మిత్రుల సహృదయంతో రూ. 66,500 విరాళం అందజేత



**రామగిరి మే 14 సూర్య న్యూస్:-** చిన్ననాటి స్నేహం చిరకాలం నిలుస్తుందని, ఆపదలో ఉన్నప్పుడు ఆసరాగా నిలుస్తుందని గోదావరిఖనిలోని 1985-86 సింగరేణి స్కూల్ పూర్వ విద్యార్థులు మరోసారి నిరూపించారు. తిలక్ నగర్‌కు చెందిన దివంగత సానం రాజమౌళి అకాల మరణం చెందగా ఆయన కుటుంబం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నదనే విషయం తెలుసుకున్న 8వ కాలనీ సింగరేణి హైస్కూల్ 1985-86 బ్యాచ్ మిత్రులు వెంటనే స్పందించారు. రాజమౌళి పెద్ద కుమార్తె వివాహానికి రూ. 66,500 ఆర్థిక సహాయాన్ని సమకూర్చి ఆ కుటుంబానికి అండగా నిలిచారు. విధి వక్రీకరించినా స్నేహం చెక్కుచెదరదని చాటిచెప్పి మిత్రులందరూ కలిసి ఈ మొత్తాన్ని కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పోతరాజు రవి, అన్వర్, జాన్, శ్రీధర్, యాదగిరి, నారాయణ, సత్యనారాయణ, వెంకట్ రెడ్డి, సలీం, సుదర్శన్, మోహన్, ఏ. తిరుపతి, రామలక్ష్మి, పద్మ, ఏ.రాజయ్య, కే. రాజయ్య,కోటేష్, స్వర్ణ, సంగీత, కుసుమ పాల్గొన్నారు.

# అంకిత భావంతో విధులు నిర్వహించాలి

## -మల్టీ డిపార్ట్మెంటల్ కార్యక్రమాల నిర్వహణపై సమీక్ష సమావేశంలో జిఎంలు మధుసూదన్, నాగేశ్వరరావు

**రామగిరి మే 14 సూర్య న్యూస్:-** అంకిత భావంతో విధులు నిర్వహించాలని సింగరేణి సంస్థ రామగుండం 3 ఏరియా జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వర రావు సూచించారు. సింగరేణి సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఆదేశాల మేరకు సింగరేణి వ్యాప్తంగా ఈ నెల 18 నుండి నిర్వహిస్తునటువంటి మల్టీ డిపార్ట్మెంటల్ సమావేశాలలో భాగంగా ఆర్జీ 3, ఏపీఏ ఏరియా యూనియన్ నాయకులు, ఉత్తమ ఉద్యోగులు, వివిధ గనుల, విభాగాల అధిపతులు, అధికారులతో గురువారం మల్టీ డిపార్ట్మెంటల్ సమావేశం కార్యక్ర నిర్వహణ పై నిర్వహించిన సమీక్ష సమావేశంలో పాల్గొని మాట్లాడారు. సంస్థ స్థితిగతులతో పాటు, ఏరియా ఆర్థిక పరిస్థితుల పట్ల అవగాహన కల్పించి, ఉద్యోగులకోసం నిర్వహిస్తున్న సంక్షేమ కార్యక్రమాలు తెలియజేయడం జరిగింది. ఈసందర్భంగా జియంలు మాట్లాడుతూ ఉద్యోగులందరూ సమయపాలన పాటిస్తూ, అంకిత భావంతో పని చేసి, పని గంటలను వృధా చేయకుండా విధులు నిర్వహించాలన్నారు. ప్రతి ఒక్కరూ బాధ్యతతో కూడిన విధులు నిర్వహించాలని సూచించారు. ప్రతి ఉద్యోగి సక్రమంగా పని చేస్తూ వ్యక్తిగతంగా అభివృద్ధి చెందుతూ, సంస్థ అభివృద్ధికి తోడ్పడాలన్నారు. ఏ ఇతర ప్రభుత్వ సంస్థలో లేని



విధంగా సింగరేణి సంస్థలో ఉద్యోగుల కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, కావున ఉద్యోగులందరూ దీనిని గమనించి, సమిష్టి కృషితో నాణ్యత, ఉత్పత్తి, ఉత్పాదకత పెంచుతూ సంస్థను మరింత ముందుకు తీసుకువెళ్లాలని కోరారు. భవిష్యత్తులో కంపెనీ లక్ష్యాలకు సంబంధించిన కార్యచరణ ప్రణాళికపై అవగాహన కల్పించారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో మార్కెట్ పరిస్థితులకు అనుగుణంగా ఎప్పటికప్పుడు రూపొందించే ప్రణాళికలకు అనుగుణంగా పని చేసేందుకు సిద్ధంగా ఉండాలన్నారు. సంస్థ పై వినియోగదారుడు పెట్టుకున్న నమ్మకాని వమ్ము చేయకుండా చూడటం మనందరి బాధ్యత అన్నారు. ఈ మల్టీ డిపార్ట్మెంట్ కార్యక్రమాలు అన్ని గనుల, విభాగాలలో దశల వారీగా ఈనెల 18న ఓసిపి-2లో, 19, 20న ఓసిపి1లో, 21న అడ్రియాల లాంగ్ వాల్ ప్రాజెక్ట్, 22న వివిధ విభాగాల వారికి మూడు షిఫ్ట్ లలో మల్టీ డిపార్ట్మెంటల్ సమావేశాలు నిర్వహించ బడుతాయన్నారు. ఈ కార్యక్రమంలో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు యం.రామచంద్రరెడ్డి, కోట రవీందర్ రెడ్డి, ఏరియా ఇంజనీర్లు సుధాకర్ రెడ్డి, యాదయ్య, ఎస్వోటు జియంలు బివి. సత్య నారాయణ, బండి సత్య నారాయణ, ప్రాజెక్ట్ ఆఫీసర్లు జె.రాజశేఖర్, ప్రవీణ్ వి ఫాంటింగ్, ఐఈ డిజియం బిటి.మురళీ కృష్ణ, ఫైనాన్స్ డిజియం సిజె.సురేఖ, ఇంచార్జ్ పర్సనల్ విభాగాధిపతి వి. సునీల్ ప్రసాద్, ఇతర విభాగధిపతులు, అధికారులు, యూనియన్ నాయకులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# రైతన్న కష్టం చూసే నాయకుడు ఎక్కడ?.

## మన్నెగూడెం రైతుల ఆవేదన కాంగ్రెస్ ప్రభుత్వంపై మాజీ మంత్రి వర్గం విమర్శలు.



**డోర్నకల్ మే 14 సూర్య న్యూస్:-** సిరోలు మండలం మన్నెగూడెం గ్రామ రైతులు ధాన్యం కొనుగోలు సమస్యలతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మాజీ ఎమ్మెల్యే వర్గీయులు ఆరోపించారు. కొనుగోలు కేంద్రాలు సమయానికి ప్రారంభం కాకపోవడం, టోకెన్లు జారీ చేయడంలో నిర్లక్ష్యం, తేమ పేరుతో క్వింటాకు 5 నుండి 6 కిలోల వరకు కోత విధించడం వల్ల రైతులు నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ధాన్యం కల్లాల్లోనే తడిసిపోతుండగా ప్రభుత్వం స్పందించకపోవడం రైతులను మరింత ఆందోళనకు గురిచేస్తోందన్నారు. బిల్లులు ఇచ్చిన తరువాత కూడా మూడు నెలలు గడిచినా రైతుల ఖాతాల్లో డబ్బులు జమ కావడం లేదని ఆరోపించారు.ఈ సందర్భంగా వారు గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంను గుర్తు చేస్తూ, మాజీ ముఖ్యమంత్రి కే. చంద్రశేఖర్ రావు నాయకత్వంలో రైతు సంక్షేమానికి ప్రాధాన్యం ఇచ్చారని పేర్కొన్నారు. మాజీ మంత్రి, మాజీ ఎమ్మెల్యే గ్రామాల్లో పర్యటిస్తూ రైతుల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని మన్నెగూడెంలోనే కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయించారని తెలిపారు. రైతులు ధాన్యం అమ్మిన 48 గంటల్లోనే వారి ఖాతాల్లో డబ్బులు జమ అయ్యేవని గుర్తుచేశారు.ప్రస్తుతం రైతులు ఇబ్బందులు పడుతున్నా కాంగ్రెస్ నాయకులు కనిపించడం లేదని, హామీలు మాత్రమే ఇచ్చి రైతులను గాలికొదిలేశారని విమర్శించారు. రైతు కన్నీళ్లు తుడిచిన నాయకుడిగా మాజీ మంత్రి, మాజీ ఎమ్మెల్యేను మన్నెగూడెం రైతులు ఇప్పటికీ గుర్తు చేసుకుంటున్నారని పేర్కొన్నారు. మన్నెగూడెం రైతులకు ఎవరు మేలు చేశారో, ఎవరు మోసం చేస్తున్నారో బాగా తెలుసని మాజీ మంత్రి వర్గీయులు స్పష్టం చేశారు.

# భువనగిరిలో మోడీ దిష్టిబొమ్మ దగ్ధం - మంగ ప్రవీణ్





## నీట్ పేపర్ లీకేజీ ని నిరసించిన యువజన కాంగ్రెస్

## డబల్ ఇంజన్ సర్కార్ తో రెండుసార్లు నీట్ పేపర్ లీకేజీ

## మోడీ చేతకానితనంతోనే నీట్ పేపర్ లీకేజ్

## విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్న బిజెపి ప్రభుత్వం

## ప్రశ్నించిన వారిపై సిబిఐ ఈడీలను ఉసిగొలుపుతున్న కేంద్రం

## కులమత విద్వేషాలు రెచ్చగొడుతూ దేశాన్ని అల్లకల్లోలం చేస్తున్న బిజెపి

**యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో మే 14 సూర్య న్యూస్** కేంద్ర బిజెపి ప్రభుత్వ అసమర్థత ప్రధాని నరేంద్ర మోడీ చేతగానితనంతోనే నీట్ పరీక్ష పేపర్ లీకేజీలు జరుగుతున్నాయని జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మంగ ప్రవీణ్ అన్నారు. గురువారం ఇటీవల జరిగిన నీట్ పరీక్ష పేపర్ లీకేజీని నిరసిస్తూ యువజన కాంగ్రెస్ పిలుపు మేరకు యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద ప్రధాని నరేంద్ర మోడీ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న ప్రవీణ్ మాట్లాడుతూ, కేంద్రంలో బిజెపి నేతృత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలమవుతుందని,ముఖ్యంగా డబుల్ ఇంజన్ సర్కారు అని చెప్పుకుంటూ డబుల్ టైం పేపర్ లీకేజీ చేశారని విమర్శించారు. పూర్తిగా దేశ పాలనను తుంగలో తొక్కి కుట్ర రాజకీయాలకు ప్రాధాన్యతమిస్తూ కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నా దన్నారు. కులమత విద్వేషాలను రెచ్చగొడుతూ దేశంలో అల్లా కల్లోలం సృష్టించాలనే లక్ష్యంతో పని చేస్తూ పరిపాలనలో విఫలమయ్యారన్నారు.ప్రశ్నించిన వారిపై మోడీ అమిత్ షాలు సిబిఐ ఈడిఐటి కేంద్ర దర్యాప్తు సంస్థలనుఉసిగొలుపుతున్నా రన్నారు. ఇప్పటికే ఎన్నోసార్లు పేపర్ లీకేజీలు చేస్తూ విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడు తున్న మోడీ ప్రభుత్వానికి రోజులు దగ్గరపడ్డాయన్నారు. ఈ కార్యక్రమంలో భువనగిరి, ఆలేరు అసెంబ్లీ అధ్యక్షులు బద్దం వాసుదేవ రెడ్డి, మంగ కిరణ్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఏడుమేకల మహేష్ యాదవ్, చేకూరి బాలు, బట్టు సందీప్, ఎన్ ఎస్ యు ఐ అసెంబ్లీ అధ్యక్షులు బొల్లెపల్లి వినయ్, ప్రధాన కార్యదర్శి ఎండి అసద్, మసూద్, జియాద్దీన్, జలీల్, అబేద్, జిల్లా యువ నాయకులు పోత్నూక్ సన్నీ, వరుణ్, జాలిగాం శివ, ఏశాబోయిన శివ, తదితరులు పాల్గొన్నారు.

# అడ్మిషన్ల కోసం అసత్య ప్రచారాలు చేస్తున్న వాణి స్కూల్ యజమాన్యం

## -బిజెపి నేత మోలుమూరి శ్రీనివాస్

**రామగిరి మే 14 సూర్య న్యూస్:-** రామగిరి మండలం సెంటినరీ కాలనీలో సింగరేణి యాజమాన్య సహకారంతో నిర్వహించబడుతున్న వాణి స్కూల్ యాజమాన్యం అడ్మిషన్ల కోసం అసత్య ప్రచారాలు చేస్తుందని బిజెపి నాయకుడు ములుమూరి శ్రీనివాస్ ఆరోపించారు. గురువారం సెంటినరీ కాలనీలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గత సంవత్సరం 2025 విద్యార్థులు సాధించిన మెరిట్ లిస్టు ఫ్లెక్సీలపై ప్రదర్శించి ఈ సంవత్సరం 2026వ సంవత్సరంలో అత్యధిక మార్కులు సాధించిన వాణి స్కూల్ యాజమాన్యమని అసత్య ప్రచారం చేస్తూ కార్మికుల తల్లిదండ్రులను, సింగరేణి ప్రభావిత గ్రామాల ప్రజలను మోసం చేస్తూ అడ్మిషన్ల కోసం అసత్య ప్రచారం చేస్తుందని ఆరోపించారు. ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు 25శాతం సీట్లు కేటాయించాలని నిబంధన ఉన్నా స్కూల్ యాజమాన్యం పట్టించుకోకుండా అత్యధిక ఫీజులు వసూలు చేస్తుందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. స్కూలు యజమాన్యం పిల్లలకు ఉండవలసిన వసతులు , పిల్లలకు టాయిలెట్లు, గ్రౌండ్ ప్రహరీ ఏర్పాటు చేస్తామని చెప్పి ఇంతవరకు ఎలాంటి అభివృద్ధి చేపట్టలేదని, స్కూల్లో సరైన అధ్యాపకులు లేరని, నామమాత్రంగా స్కూలు నిర్వహిస్తూ అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. సింగరేణి మేనేజ్మెంట్ ఇట్టి విషయాలపై సమగ్ర విచారణ జరిపించి వాణి స్కూల్ లీజుని ఇతరులకు ఇచ్చి స్కూలు అభివృద్ధికి పాటుపడాలని లేదా సింగరేణి యాజమాన్యమే చొరవ తీసుకొని సీబీఎస్సీ సిలబస్ ప్రారంభించాలని ఆయన కోరారు. ఈ విషయాల అన్నిటిపై సమగ్ర విచారణ జరిపించాలని జిల్లా కలెక్టర్, సింగరేణి సి అండ్ ఎండికి లిఖితపూర్వక ఫిర్యాదు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో తీగల శ్రీధర్, పరంకుశం చారి, మేరుగు శ్రీకాంత్, దొంతుల సురేష్ తదితరులు పాల్గొన్నారు.




# సిపిఐ డోర్నకల్ పట్టణ కన్వీనర్‌గా ఎల్లావుల. నర్సింహారావు ఏకగ్రీవ ఎన్నిక.

## డోర్నకల్ పట్టణంలో భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) పట్టణ కౌన్సిల్ సమావేశం ఘనంగా నిర్వహించబడింది.



**డోర్నకల్ మే 14 సూర్యా న్యూస్ :-** ఈ సమావేశానికి జన్నే స్వామి అధ్యక్షత వహించగా, ముఖ్య అతిథిగా సిపిఐ రాష్ట్ర నాయకులు నల్ల సుధాకర్ రెడ్డి హాజరయ్యారు. సమావేశంలో పార్టీ బలోపేతం, ప్రజా సమస్యలపై పోరాటాలు, పట్టణ స్థాయిలో పార్టీ కార్యక్రమాల విస్తరణపై చర్చించారు. అనంతరం సిపిఐ డోర్నకల్ పట్టణ కన్వీనర్‌గా ఎల్లావుల నర్సింహారావును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు ఆయనకు అభినందనలు తెలియజేస్తూ పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని ఆకాంక్షించారు. ఈ సమావేశంలో సిపిఐ మండల కార్యదర్శి తురక రమేష్, సీనియర్ నాయకులు కే. ప్రవేష్, మూలాన, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు. పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై సమావేశాన్ని విజయవంతం చేశారు.

# ఎంగేజ్మెంట్ కార్యక్రమంలో పాల్గొన్న బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తిరుపతియాదవ్



**రామగిరి మే 14 సూర్య న్యూస్:-** మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తొట్ల తిరుపతి యాదవ్ గురువారం మంథని మండలం కాకర్లపల్లిలో పన్నూర్ గ్రామానికి చెందిన ఏరావేన గంగయ్య, మధునమ్మ దంపతులకు కుమారుడు, పన్నూర్ యువజన కాంగ్రెస్ పార్టీఅధ్యక్షుడు ఏరావేన అజయ్, సింధు ఎంగేజ్మెంట్ కార్యక్రమంలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పన్నూర్ సర్పంచ్ చిందం మహేష్, మాజీ ఎంపీపీ ఆరెల్లి దేవక్క కొమురయ్య గౌడ్, ఆదివారం పేట సర్పంచ్ ఇల్లందుల సంజీవ్, మాజీ ఉపసర్పంచ్లు తొట్ల మధునయ్య, మొగిలి నరేష్ యాదవ్, నాయకులు కట్టేకోల రామ్‌చందర్ పాల్గొన్నారు.

# శుభకార్యాలకు బ్రేక్...!

## -36 రోజుల పాటు బ్రేక్

**రామగిరి మే 14 సూర్య న్యూస్:-**ఈ నెల 18 నుంచి జూన్ 18 వరకు అధిక జ్యేష్ఠ మాసం(మూఢమి) కావడంతో శుభకార్యాలయాలకు(వివాహాలకు) బ్రేక్ పడనుంది. మళ్లీ జూన్ 19 నుంచి వివాహాధి శుభకార్యాలు ప్రారంభం కానున్నాయి.



# పదవ తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన వడ్ల అక్షిత ను సన్మానించిన కిష్టాపూర్ కింగ్స్ యూత్

**కామారెడ్డి జిల్లా బ్యూరో మే 14 సూర్య న్యూస్ :-** బాన్సువాడ నియోజకవర్గం పరిది బీర్కూరు మండలం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి పరీక్షల్లో కిష్టాపూర్ వడ్ల హన్మాండ్లు జయసుధ కుమార్తె వడ్ల అక్షిత బీర్కూర్ ప్రభుత్వ స్కూల్లో అత్యధికంగా 600 మార్కులకు గాను 536 మార్కులు తెచ్చుకోవడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న కింగ్స్ యూత్ సభ్యులు చిరు సన్మానం చేశారు. విద్యార్థినికి ఇంటర్మీడియట్లో స్టడీ మెటీరియల్స్ ఇస్తూ ఆమెకు ఆర్థికంగా సహాయం అందిస్తామని కింగ్స్ యువకులు తెలిపారు. ఇందుకు గాను అమ్మాయి తల్లిదండ్రులు కింగ్స్ యూత్ సభ్యులను ఉద్దేశించి హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కింగ్స్ యూత్ యువ నాయకుడు భాస్కర్, హన్మాండ్లు, మాజీ ఉపసర్పంచ్ నరసారెడ్డి, ఉపాధ్యాయుడు చారి, పర్సు సాయి తదితరులు పాల్గొన్నారు.



# మర్రి కుంటకు పునర్జన్మ..

# రైతుల పోరాటానికి ఫలితం.

## అక్రమాలపై అధికారుల చర్యలు శ్రమదానంతో కుంట పునరుద్ధరణ. రైతులు చేపట్టిన ఉద్యమం విజయవంతమైంది.



**డోర్నకల్ మే 14 సూర్య న్యూస్:–** సిరోలు మండల కేంద్రంలోని మర్రి కుంట పునరుద్ధరణకు రైతులు చేపట్టిన ఉద్యమం విజయవంతమైంది. ఆక్రమణల బారిన పడి ఉనికిని కోల్పోతున్న మర్రి కుంటకు రైతుల శ్రమదానం, అధికారుల సహకారంతో మళ్లీ పూర్వ వైభవం తీసుకురావడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలోని మర్రి కుంటను కొంతమంది ఆక్రమణదారులు వెంచర్‌గా మార్చే ప్రయత్నంలో కుంట కట్టను తొలగించినట్లు రైతులు ఆరోపించారు. దీంతో సాగునీరు, తాగునీటి అవసరాలకు కీలకమైన కుంట ప్రమాదంలో పడిందని తెలిపారు. ఈ నేపథ్యంలో కుంటపై ఆధారపడి వ్యవసాయం చేసుకునే రైతులు స్వచ్ఛందంగా ముందుకొచ్చి శ్రమదానం నిర్వహించి కుంటను పునరుద్ధరించారు. "కుంట మాది నీరు మా హక్కు" అంటూ రైతులు నినదిస్తూ నీటి వనరుల పరిరక్షణకు కట్టుబాటుగా నిలిచారు. ఈ కుంట వల్ల అనేక ఎకరాలకు సాగునీరు అందడంతో పాటు గ్రామ ప్రజలకు తాగునీటి అవసరాలు కూడా తీరుతున్నాయని రైతులు పేర్కొన్నారు. మూగజీవాలకు సైతం ఇది జీవనాధారమని తెలిపారు. ఈ సందర్భంగా రైతులు స్పందించిన ప్రభుత్వ అధికారులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రైతుల ఫిర్యాదులను ఆలకించి చట్టబద్ధంగా విచారణ జరిపి ఆక్రమణలను తొలగించడంలో సహకరించిన సిరోలు మండల ఎమ్మార్వో, మరిపెడ ఇరిగేషన్ ఈఈ, డీఈఈ, ఏఈ, పంచాయతీ కార్యదర్శి, వీఆర్వో, సిరోలు ఎస్సై,పోలీసు సిబ్బందిని రైతులు అభినందించారు. ఫైళ్లకే పరిమితం కాకుండా క్షేత్రస్థాయికి వచ్చి రైతుల సమస్యలను అర్థం చేసుకుని చర్యలు తీసుకోవడం అభినందనీయమని రైతులు కొనియాడారు. ఇదే విధంగా సిరోలు మండలంలోని ఊర చెరువులు, వాగులు, కుంటలు అక్రమార్కుల కబ్జాలకు గురికాకుండా అధికారులు ఎప్పటికప్పుడు చర్యలు తీసుకొని చిన్న, సన్నకారు రైతులను ఆదుకోవాలని మర్రి కుంట ఆయకట్టు రైతులు కోరారు.

# నాలుగు గంటల్లో దొంగతనం కేసును చేదించిన కేయూసీ పోలీసులు

## రెండు లక్షల రూపాయల విలువ గల 5 ప్యాడ్ టాబ్ ల రికవరీ నాలుగు ఆపిల్ పాడ్స్ ఒకటి లెనోవా ప్యాడ్ సీజ్ కేయూసీ సిఐ సుంకరి రవి కుమార్




**హనుమకొండ టౌన్ మే 14 సూర్య న్యూస్:–** హనుమకొండ జిల్లా కేయూసీ పోలీస్ స్టేషన్ సిఐ సుంకరి రవికుమార్ తెలిపిన వివరాల ప్రకారం మహారాష్ట్రకు చెందిన జగదీష్ పరమేశ్వర్(34) తండ్రి గంగాధర్ క్లాక్ టవర్, సికింద్రాబాద్, జనతా కాలనీ, హిమాయత్ నగర్, నాందేడ్, మల్లికార్జున నాగవద్ద వంటి పలు ప్రదేశాల్లో లేబర్ వృత్తి చేస్తూ జీవనం సాగిస్తుండేవారు. తేదీ 13.5.2026 రోజున మల్లేపల్లి భూపాల్ రెడ్డి ఇచ్చిన దరఖాస్తు ప్రకారం భీమారంలో గల మారుతి సుజుకి షోరూం తేదీ 12.5. 2026 రోజున రాత్రి సమయంలో దొంగలు పడి ఐదు ట్యాబ్ లను దొంగతనం చేసినారన్న దరఖాస్తుపై కేసు నమోదు చేసి సాంకేతిక పరిజ్ఞానం ద్వారా కేసును నాలుగు గంటల్లో చేదించి నేరస్తుని పట్టుకుని జైలుకు పంపారు.నేరస్తుల నుండి రెండు లక్షల విలువ గల ఐదు ట్యాబులు స్వాధీనం చేసుకున్నారు.ఇట్టి కేసును చేదించిన కేయూసీ ఇన్స్పెక్టర్ ఎస్. రవికుమార్ ఎస్ఐ బి. విజయ్ కుమార్ క్రైమ్ సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ ఎండి అహమ్మద్ పాషా, జి. నర్సింగరావు, పోలీస్ సిబ్బంది రాజశేఖర్, సంతోష్, ఏవో సల్మాన్ పాషాలను వరంగల్ సీపీ సన్ ప్రీత్ సింగ్, సెంట్రల్ జోన్ డీసీపీ ధార కవిత, హనుమకొండ ఏసీపీ నరసింహారావు అభినందించి రివార్డులతో సన్మానించారని కేయూసీ సిఐ ఎస్. రవికుమార్ తెలిపారు.

# గ్యాస్ వినియోగదారులకు అలర్ట్..!

## -ఈ-కేవైసీ పూర్తి చేయకుంటే సబ్సిడీ కట్

**రామగిరి మే 14 సూర్య న్యూస్:–** కేంద్ర ప్రభుత్వం గ్యాస్ కనెక్షన్ కలిగిన వినియోగదారులకు ఈ-కేవైసీని తప్పనిసరి చేస్తూ కీలక మార్గదర్శకాలను విడుదల చేసింది. గ్యాస్ సిలిండర్ వినియోగదారులు తమ సబ్సిడీని నిరంతరాయంగా పొందాలంటే ప్రతి ఏటా ఈ-కేవైసీ ప్రక్రియను పూర్తి చేయడం తప్పనిసరి. సాధారణంగా ఆర్థిక సంవత్సరం ముగిసేలోపు ఈ ప్రక్రియను పూర్తి చేయాల్సి ఉంటుంది. ముఖ్యంగా ప్రతి ఏటా మే నెలలో దీనిపై అధికారులు ప్రత్యేక దృష్టి సారిస్తారు. వినియోగదారులు తమ ఆధార్ వివరాలను గ్యాస్ కనెక్షన్‌తో ధృవీకరించుకోవాలి. ఈ ప్రక్రియ పూర్తి చేయని పక్షంలో ప్రభుత్వం అందించే గ్యాస్ సబ్సిడీ నిలిచిపోయే ప్రమాదం ఉంది.

**ఈ-కేవైసీ చేసుకునే విధానాలు** వినియోగదారుల సౌకర్యార్థం ఆయిల్ కంపెనీలు మూడు రకాల పద్ధతులను అందుబాటులోకి తెచ్చాయి.

**మొబైల్ యాప్ ద్వారా:** వినియోగదారులు తమ గ్యాస్ ఏజెన్సీకి సంబంధించిన అధికారిక మొబైల్ యాప్ ద్వారా ఇంట్లోనే కూర్చుని ఫేస్ రికగ్నిషన్ (ముఖ గుర్తింపు) ద్వారా కేవైసీ పూర్తి చేయవచ్చు.

**గ్యాస్ ఏజెన్సీ వద్ద:** నేరుగా మీ గ్యాస్ డీలర్ కార్యాలయానికి వెళ్లి వేలిముద్రలు వేయడం ద్వారా ఈ ప్రక్రియను ఉచితంగా పూర్తి చేయవచ్చు.

**డెలివరీ బాయ్ ద్వారా:**సిలిండర్ డెలివరీ ఇచ్చే సమయంలో కూడా సిబ్బంది వద్ద ఉండే యాప్ ద్వారా బయోమెట్రిక్ పూర్తి చేసే వెసులుబాటు ఉంది.బి

**ముఖ్యమైననిబంధనలు** డౌన్‌లోడ్ చేసుకున్న హాల్ టికెట్లు లేదా గ్యాస్ రసీదుల మాదిరిగానే, ఈ ప్రక్రియకు ఎటువంటి అదనపు రుసుము చెల్లించాల్సిన అవసరం లేదు. సబ్సిడీ పొందే



అర్హత ఉన్న ప్రతి ఒక్కరూ దీన్ని పూర్తి చేయాలి. ఒకవేళ నిర్ణీత గడువులోగా కేవైసీ పూర్తి చేయకపోతే, మార్చి లేదా మే నెల తర్వాత వచ్చే సబ్సిడీ జమ కాకపోవచ్చు. కేవైసీ ప్రక్రియ పూర్తి చేయడం వల్ల గ్యాస్ వినియోగంలో అక్రమాలను అరికట్టవచ్చని, అర్హులైన వారికే సబ్సిడీ అందుతుందని ప్రభుత్వం భావిస్తోంది.

# ఐకెపి సెంటర్ ను సందర్శించిన హసన్పర్తి సిఐ ఏ. మహేందర్

## ఐకెపి సెంటర్ మడిపల్లిలో ధాన్యం కొనుగోలు



**హనుమకొండ టౌన్ మే 14 సూర్య న్యూస్:–** హసన్‌పర్తి పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఏ. మహేందర్ గురువారం రోజు ఐకెపి సెంటర్, మడిపల్లిలో ధాన్య కొనుగోలు కార్యకలాపాలను పరిశీలించారు. రైతులు, సిబ్బందిని కలిసి మృదువైన ప్రక్రియ, సమయానుకూల చెల్లింపులు, నాణ్యతా తనిఖీలు, రైతుల సంక్షేమం కోసం మద్దతు వ్యవస్థల గురించి చర్చించారు. రైతుల సమస్యలను విని కొనుగోలు ప్రక్రియ సక్రమంగా సాగేలా అవసరమైన నిర్దేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా సిబ్బందికి శ్రద్ధగా, బాధ్యతాయుతంగా పని చేయాలని సూచించారు.

# ప్రజలను అప్రమత్తం చేసేందుకే కార్డెన్ సెర్చ్



## -మంథని సీఐ బొల్లపల్లి రాజు గౌడ్

**రామగిరి మే 14 సూర్య న్యూస్:–** సమాజంలో నానాటికి పెరిగిపోతున్న నేరాల నియంత్రణలో భాగంగా ప్రజలు అప్రమత్తం చేసేందుకు పోలీసులు గ్రామాలల్లో కార్డెన్ సెర్చ్ నిర్వహిస్తున్నట్లు మంథని సీఐ బొల్లపల్లి రాజు గౌడ్ పేర్కొన్నారు. రామగిరి మండలం మండలం కల్వచర్ల లో గురువారం ఎస్సై తాడవేని శ్రీనివాస్ ఆధ్వర్యంలో పోలీసు బృందాలు గ్రామంలో తనిఖీలను నిర్వహించారు. ఈ తనిఖీలో సరైన పత్రాలు లేని 69 బైక్ లను, 08 నంబర్ ప్లేట్లు లేని వాహనాలను సీజ్ చేశారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ గ్రామ ప్రజలకు సీసీ కెమెరాల ఆవశ్యకత, సైబర్ క్రైం, గ్రామాల్లోకి వచ్చే అనుమానిత వ్యక్తుల విషయంలో అవగాహన కల్పించారు. సైబర్ క్రైమ్ బాధితులు 1930 టోల్ ఫ్రీ నెంబర్‌ను వినియోగించుకోవాలని సూచించారు. ప్రజలు ఐక్యమత్యంగా ఉంటూ శాంతియుతంగా మెలగాలని, అప్పుడే గ్రామాలు అభివృద్ధి చెందుతాయని పేర్కొన్నారు. యువకులు చెడు వ్యసనాలకు బానిసలుగా మారి జీవితాలను నాశనం చేసుకోవద్దన్నారు. గంజాయి రవాణా,విక్రయించినా, సేవించినా కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. యువత గంజాయి, మత్తు పదార్థాలకు దూరంగా ఉంటూ చదువుతో పాటు క్రీడల్లో రాణించాలన్నారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలని సూచించారు. ఎవరైనా భూ కబ్జాలకు, భూ సంబంధిత గొడవల్లో పాల్గొని అమాయకులను మోసం చేస్తే కఠిన చర్యలుంటాయని తెలిపారు. గ్రామాల్లో ఎవరైనా అనుమానాస్పదంగా కనిపిస్తే డయల్ 100కు సమాచారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో రామగిరి, ముత్తారం ఎస్సైలు తాడవేని శ్రీనివాస్, రవి కుమార్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# నిబంధనలు పాటిస్తేనే ఆక్యుపెన్సీ సర్టిఫికెట్ల జారీ

## హన్మకొండ జిల్లా కలెక్టర్, బల్దియా ప్రత్యేకాధికారి చాహత్ బాజ్ పాయ్

## ఆక్యుపెన్సీ సర్టిఫికెట్ల జారీ కి క్షేత్ర స్థాయి పరిశీలనలు



**హనుమకొండ టౌన్ మే 14 సూర్య న్యూస్:–** నిబంధనలు పాటిస్తేనే ఆక్యుపెన్సీ సర్టిఫికెట్ల ను జారీ చేస్తామని హన్మకొండ జిల్లా కలెక్టర్,బల్దియా ప్రత్యేకాధికారి చాహత్ బాజ్ పాయ్ తెలిపారు.ఆక్యుపెన్సీ సర్టిఫికెట్ల జారీ కోసం ప్రత్యేకాధికారి గురువారం నగర పరిధి లోని దేశాయిపేట వెంకట్రామ జంక్షన్ హంటర్ రోడ్డు జే ఎస్ ఏం స్కూల్ ప్రాంతం నయీమ్ నగర్ సురేంద్రపురి ప్రాంతాల్లో ప్రత్యక్షం గా పరిశీలించి అందజేసిన ధ్రువ పత్రాలతో పాటు కొలతలు వేసి పరిశీలించారు. ఈ సందర్భం గా జిల్లా కలెక్టర్,బల్దియా ప్రత్యేకాధికారి మాట్లాడుతూ భవన నిర్మాణ అనుమతులకు అవసరమైన ధ్రువపత్రాల సమర్పణతో పాటు సూచించిన మార్గదర్శకాలను పాటిస్తేనే అనుమతుల తో పాటు ఆక్యుపెన్సీ సర్టిఫికెట్ల ను జారీ చేస్తామని తెలిపిన కలెక్టర్ అనుమతుల కోసం సమర్పించిన పత్రాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్ టి పి ఎస్ అన్వేష్ తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాల పై అవగాహన

## మాదక ద్రవ్యాలు వాడొద్దు హెల్మెట్ లేని ప్రయాణం ప్రమాదం డ్రంక్ అండ్ డ్రైవ్ చెయ్యొద్దు వేసవి కాలంలో జాగ్రత్తల పై అవగాహన సదస్సు

**కామారెడ్డి జిల్లా బ్యూరో మే 14 సూర్య న్యూస్ :–** కామారెడ్డి జిల్లా సిపి ఏం.రాజేష్ చంద్ర ఆదేశానుసారం ఎస్ఐ బి.మహేష్ సూచనల మేరకు పోలీస్ కళాబృందం చే అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సైబర్ నేరాల టోల్ ఫ్రీ నంబర్ 1930, ఓటీపీలు ఎవరికి చెప్పవద్దని, బ్యాంక్ ఆఫీసర్ గానీ పోలీస్ ఆఫీసర్ గాని ఓటీపీలు చెప్పమని అసలే అడగరు అని, ఎవరికి కూడా చెప్పొద్దు అని తెలియజేశారు. అత్యవసర సమయంలో డయల్ 100 కి కాల్ చేయాలని, మహిళలకు రక్షణగా సి టీం ఉందని గుర్తు చేశారు. మహిళ షీ టీం నంబర్ 9726860094 మహిళలపై జరుగుతున్న నేరాలపై అవగాహన, రోడ్డు ప్రమాదాలు నివారణ కోసం హెల్మెట్ తప్పనిసరి అని అన్నారు. వేసవికాలంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ కళాబృందం ఇన్చార్జి హెడ్ కానిస్టేబుల్స్ రామంచ తిరుపతి, శేషారావు పిసీలు ప్రభాకర్, సాయిలు మాటలు పాటల ద్వారా కార్యక్రమం నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో రాజంపేట ఎస్బిఐ బ్యాంక్ మేనేజర్ రాజశేఖర్ గౌడ్, లింగంపేట హెడ్ కానిస్టేబుల్ రమేష్, కామారెడ్డి షీ టీం సభ్యులు పిసి బాలు రెడ్డి, వివిధ గ్రామీణ ప్రాంతాల నుండి వచ్చిన బ్యాంక్ వినియోగదారులు పాల్గొన్నారు.




# బాన్సువాడలో త్రిమూర్తి ఎంటర్ప్రైజెస్ వారి కుటుంబంలో పెళ్లి సంబరాలు

**కామారెడ్డి జిల్లా బ్యూరో మే 14 సూర్య న్యూస్ :–** బాన్స్వాడ నియోజకవర్గం పరిది బాన్స్వాడ లో జరిగిన త్రిమూర్తి ఎంటర్ప్రైజెస్ యజమాని మోటమర్రి శ్రీనివాస్ కుమారుని వివాహ వేడుక బాన్స్వాడలో అంగరంగ వైభవంగా జరిగింది. ఈ వివాహానికి నూతన వధూవరులను ఆశీర్వదించుటకు ప్రభుత్వ సలహాదారు, బాన్సువాడ నియోజకవర్గ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి, వారి కుమారులు భాస్కర్ రెడ్డి, శంభు రెడ్డి లతోపాటు ప్రముఖ రాజకీయ, పారిశ్రామిక, వ్యాపారవేత్తలు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలియజేశారు. పెళ్లి మండపంలో అతిరత మహారథులు అందరూ ఒకే చోట చేరడంతో పెళ్లి మండపం మరింత శోభాయ మానంగా మారింది. ఈ సందర్భంగా పెళ్లి వేడుకకు వచ్చి ఇంత సంబరాన్ని అందించిన అతిరథ మహారథులు అందరికీ మా కుటుంబం తరపున ధన్యవాదాలు. మీ రాక మాకు ఎంతో సంతోషాన్ని కలిగించిందని వారు తెలియ చేశారు.



# అనధికారికంగా నడుస్తున్న క్లినిక్స్, హాస్పిటల్స్ పై ఆకస్మిక తనిఖీ చేసిన డా. ఉమా గౌరి






**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ప్రతినిధి మే 14 సూర్య న్యూస్ :-** మేడ్చల్‌మల్కాజిగిరి జిల్లాలో అనధికారికంగా నడుస్తున్న క్లినిక్స్, హాస్పిటల్స్ పై జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డా. ఉమా గౌరి ఆధ్వర్యంలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీలలో కే.పీ.హెచ్.బి, జగదీర్ గుట్ట పరిధిలోని పలు క్లినిక్‌లను, ఆసుపత్రులను పరిశీలించారు. తనిఖీల సందర్భంగా రిజిస్ట్రేషన్ లేకుండా, అనధికారికంగా నడుస్తున్న సుమన్ క్లినిక్, శ్రీ గాయత్రి క్లినిక్, సుమన హెల్త్ అండ్ రిహాబ్ సెంటర్ లను సీజ్ చేశారు. ఈ క్లినిక్ లు ఎటువంటి చట్టబద్ధ రిజిస్ట్రేషన్ లేకుండా, అర్హత కలిగిన వైద్యులు లేకుండా వైద్య సేవలు అందిస్తున్నందున, క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్ చట్టం, అలోపతి చట్టం2010 ప్రకారం సీజ్ చేయడం జరిగింది అని తెలిపారు. ఈ సందర్భంగా ఆరోగ్య శాఖ అధికారి డా. ఉమా గౌరి మాట్లాడుతూ రిజిస్ట్రేషన్ లేకుండా ఉండడమే కాకుండా ఎలాంటి క్వాలిఫికేషన్ లేకుండా ల్యాబ్ టెస్ట్ లకై రక్త, మూత్ర నమూనాలను కలెక్ట్ చేసి వివిధ ల్యాబ్ లకు పంపడం, ఫార్మసీ కూడా వారే నడుపుతూ మందులను రోగులకు అధిక ధరలకు ఇస్తూ దానర్జన చేయడమే కాకుండా, ప్రజల ఆరోగ్యం తో చెలగాటం చేస్తున్నారని, వైద్య సేవలు తగిన అర్హతలు కలిగిన వైద్యులచే జరగాలని, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, ప్రజల ఆరోగ్యంతో చట్ట విరుద్ధం గా ప్రవర్తించే వారిపై ఉపేక్షించడం ఉండదు అని హెచ్చరించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారులు డా. గీతా, డా. పవన్, వసంత డిప్యూటీ డెమో పాల్గొన్నారు.

# ఆక్స్ఫర్డ్ గ్రామర్ హై స్కూల్ పై ఆర్టీఐ దాఖలు

## పార్కింగ్ సౌకర్యాలు, మరుగుదొడ్లు, అనుమతులు, ఉపాధ్యాయుల అర్హతలపై ప్రశ్నలు

**కూకట్‌పల్లి మే 14 సూర్య న్యూస్ :-** కూకట్‌పల్లి మండలంలోని ప్రగతి నగర్, దీనా బంధు కాలనీలో ఉన్న ఆక్స్ఫర్డ్ గ్రామర్ హై స్కూల్ పై కీలక సమాచారాన్ని కోరుతూ సమాచార హక్కు చట్టం కింద దరఖాస్తు దాఖలైంది. ఈ ఆర్టీఐలో పాఠశాల మౌలిక సదుపాయాలు, అనుమతులు, భద్రతా ప్రమాణాలు, ఉపాధ్యాయుల విద్యార్హతలకు సంబంధించిన వివరాలు కోరారు. స్థానిక నివాసితులు, సామాజిక కార్యకర్తలు విద్యార్థుల భద్రత, ప్రాథమిక సదుపాయాలు, అలాగే పాఠశాల ప్రభుత్వ నిబంధనలు, మార్గదర్శకాల ప్రకారం నడుస్తుందా లేదా అనే అంశాలపై ఆందోళనలు వ్యక్తం చేస్తున్నట్లు సమాచారం. స్థానికులు మాట్లాడుతూ పిల్లల భద్రత, విద్యా ప్రమాణాల విషయంలో ఎలాంటి రాజీ ఉండకూడదని పేర్కొన్నారు. ఏవైనా ఉల్లంఘనలు బయటపడితే సంబంధిత అధికారులు పూర్తి స్థాయి తనిఖీ నిర్వహించి కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ ఆర్టీఐ దరఖాస్తుపై విద్యాశాఖ, జీహెచ్ఎంసీ, ఇతర సంబంధిత శాఖలు ఎలా స్పందిస్తాయోనని ప్రజలు ఎదురుచూస్తున్నారు.

**ఆర్టీఐ ద్వారా కోరిన ముఖ్యమైన వివరాలు..**

1. విద్యాశాఖ జారీ చేసిన గుర్తింపు పత్రాలు, అనుమతుల ప్రతులు.
2. జీహెచ్ఎంసీ భవన అనుమతులు, అగ్నిమాపక శాఖ భద్రతా అనుమతుల వివరాలు.
3. విద్యార్థులు, సిబ్బంది, పాఠశాల వాహనాల కోసం సరైన పార్కింగ్ సౌకర్యాల వివరాలు.
4. బాలురు, బాలికల కోసం ప్రత్యేక మరుగుదొడ్ల సౌకర్యాల వివరాలు.
5. బోధనా సిబ్బంది విద్యార్హతలు, బి.ఎడ్ / డి.ఎడ్ ధృవపత్రాల వివరాలు.
6. తరగతి గదుల సామర్థ్యం, విద్యార్థుల సంఖ్య, పాఠశాలలో అమలు చేస్తున్న భద్రతా ప్రమాణాల వివరాలు.
7. ఆర్‌టీఈ నిబంధనలు, రాష్ట్ర విద్యాశాఖ మార్గదర్శకాలను పాఠశాల పాటిస్తున్నదా లేదా అనే సమాచారం.




# కాన్వాయ్‌ల కార్లు తగ్గితే పొదుపు కాదు !

అధికార పార్టీ నేతల విన్యాసాలు మొదలయ్యాయి. చమురు సంక్షోభం దృష్ట్యా ఖర్చులు తగ్గించుకోవాలని, వర్క్ ఫ్రమ్ హోమ్ పెరగాలని, బంగారం కొనొద్దని ఇలా..ప్రధాని పలు సూచనలు చేశారు. వాటిని బిజెపి పాలిత రాష్ట్రాల సిఎంలు, ఎన్‌డిఎ పాలిత సిఎంలు స్వాగతించారు. ఇందులో కాన్వాయ్‌లో కార్ల సంఖ్యను మాత్రమే తగ్గించారు. ప్రధాని కూడా కాన్వాయ్ తగ్గించారు. నిజానికి రాజకీయంగా దుబరా ఖార్చుల గురించి ఆలోచించడం లేదు. ఓ వైపు విమాన ఇంధన ధరలు పెంచడంతో విమానాలను రద్దు చేస్తున్నారు. ఇది సామాన్యులపై పెనుభారం మోపుతోంది. విదేశీయానం అంటే ప్రజలు ఎంజాయ్ చేయడానికి వెళ్లడం లేదు. తమ పిల్లల దగ్గరకు వెళ్లాలన్న తల్లిదండ్రులకు వియారన టిక్కెట్ ధరలు తడిసి మోపెడు అవుతున్నాయి. వీటిని ఆదా చేసేందుకు ప్రభుత్వాలు ఆలోచించడం లేదు. కాన్వాయ్‌ల తగ్గింపుతో ఆర్థిక వ్యవస్థ బలోపేతం కాదు. ఆర్థిక వ్యవస్థకు గుదిబండగా ఉన్న వందలాది పతకాలు, రాజకీయ పార్టీల ఖర్చులు వంటివి తగ్గాలి. శాసనమండళ్లతో పెద్దగా పనిలేదు. జడ్పీటిసి, ఎంపిటిసిలతో పెద్దగా పనిలేదు. వీటిని తగ్గించాలి. ప్రజాప్రతినిధులు రెండేసి పెన్షన్లు తీసుకుంటున్నారు. ఈ పెన్షన్లను పూర్తిగా రద్దు చేయాలి. ఈ ఖర్చు ఎంతో లెక్క కట్టాలి. దేశ ఆర్థిక వ్యవస్థ ప్రమాద ఘంటికలు మోగిస్తోన్న వేళ ఎక్కడ ఖర్చులు తగ్గించాలో మోడీ చెబితే బాగుంటుంది. ఆచరిస్తే మరీ మంచిది. ప్రజాస్వామ్యం పేరుతో ప్రజాప్రతినిధులు ప్రజల డబ్బుతో విలాసాలు చేస్తున్నారు. దీనిపై ప్రధాని మోడీ దృష్టి సారించాలి. పశ్చిమాసియాలో చోటుచేసుకుంటున్న పరిణామాలు మన దేశ ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపుతోంది. ఆర్థిక సంక్షోభం దిశగా పయనిస్తున్న తీరును చూస్తున్నాం. వరుసగా స్టాక్ మార్కెట్లు కుప్పకూలడం, విదేశీ పెట్టుబడుల ఉపసంహరణ, రూపాయి విలువ పతనం కొనసాగడం, ద్రవ్యోల్బణం అడ్డు అదుపులేకుండా పెరగడం, అంతర్జాతీయంగా ముడి చమురు ధరల పెరుగుదల, ఇవన్నీ కలిపి దేశ ఆర్థిక స్థితిపై తీవ్ర ప్రభావాన్ని చూపుతున్నాయి. ఈ క్రమంలో దేశ ఆర్థిక వ్యవస్త బలోపేతానికి పొదుపు చర్యలు తీసుకోవాల్సిందే. కఠిన చర్యలకు ఉపక్రమించాలి. కేవలం కాన్వాయ్‌ల కార్ల రద్దుతో చేతులు దులుపుకుంటే సరిపోదు. ప్రధాన మంత్రి నరేంద్రమోడీ చేసిన పొదుపు సూచనలు పరిస్థితి తీవ్రతను మరింత స్పష్టం చేశాయి. స్టాక్‌మార్కెట్లు కుప్పకూలి, లక్షల కోట్ల రూపాయల సంపద ఆవిరి కావడం, విదేశీ పెట్టుబడు దారులు పెద్ద ఎత్తున నిధులు వెనక్కి తీసుకోవడం వంటి పరిణామాలన్నీ ఆర్థికసంక్షోభ తీవ్రతకు అద్దం పడుతున్నాయి.అదే సమయంలో ద్రవ్యోల్బణం పెరుగుతున్న తీరు మరింత ఆందోళనకరం. ఏప్రిల్‌లో రిటైల్ ద్రవ్యోల్బణం 3.48 శాతానికి చేరి 13 నెలల గరిష్ఠాన్ని నమోదు చేసింది. ఆహార ద్రవ్యోల్బణం 4.2 శాతానికి పెరగడం సామాన్య కుటుంబాల పై తీవ్రమైన భారం మోపుతోంది. పప్పుధాన్యాలు, కూరగాయలు, వంటనూనెలు, పాల ఉత్పత్తుల ధరలు వరుసగా పెరుగుతుండగా, ప్రజల ఆదాయం మాత్రం పెరగడం లేదు. దేశ వ్యాప్తంగా నిరుద్యోగం పెరుగు తుండటం, అసంఘటిత రంగంలో ఉపాధి క్షీణించడం, గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి హామీ పనుల నిధులను తెగ్గోయడం వంటి చర్యలు ఇప్పటికే ప్రజల కొనుగోలు శక్తిని దారుణంగా దెబ్బతీశాయి. దీనికితోడు ఇప్పుడు పెట్రోల్, డీజిల్ ధరలు పెంచక తప్పదని సూచనలు చేస్తున్నారు. ఆర్‌బిఐ గవర్నర్ మల్హోత్రా కూడా ఇదే విషయం చెప్పారు. ధరాఘాతం నుండి ప్రజలకు ఊరటనిచ్చే చర్యలు తీసుకోవడానికి బదులుగా కేంద్ర ప్రభుత్వం మరింతగా భారాలు మోపేందుకు కసరత్తు చేయడం దారుణం! అంతర్జాతీయ ముడి చమురు ధరలు పెరుగుతుండటాన్ని సాకుగా చూపుతూ పెట్రో ఉత్పత్తుల ధరలు పెంచడానికి ఇప్పటికే సిద్ధమైంది. 'పెట్రో ధరలు పెరగవని నేను చెప్పలేను అంటూ సాక్షాత్తు కేంద్ర పెట్రోలియం శాఖ మంత్రి హర్‌దీప్ సింగ్ పూరీ ప్రకటించారు. పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు ఇదే మాదిరి కొనసాగితే పెట్రోల్, డీజిల్ ధరల పెంపు తప్పకపోవచ్చంటూ రిజర్వు బ్యాంకు గవర్నర్ సంజయ్ మల్హోత్రా చేసిన వ్యాఖ్యలతో దేశంలో పెట్రో మోత తప్పదని తేలిపోయింది. అయితే, ఏ స్థాయిలో ధరలు పెరుగుతాయి, ఎప్పటి నుండి పెరుగుతాయి అన్న అంశంపైనే స్పష్టత రావాల్సిఉంది. నాలుగేళ్లుగా పెట్రో ధరలు పెరగలేదంటూ తాజాగా చేయబోయే పెంపునకు సమర్థనగా కేంద్రం చేస్తున్న వాదనలు ఏ మాత్రం సమర్థనీయం కాదు. పెట్రో ధరలు పెరగ్గానే అమాంతంగా అన్ని వస్తువుల ధరలు పెరుగుతాయి. నిత్యావసరాలు ఆకాశాన్ని అంటుతాయి. కాబట్టి ప్రత్యామ్నాయ మార్గాలు ఆలోచించాలి. పొదుపు అన్నది ప్రజాప్రతినిదుల దుబారాలను తగ్గించడంతో మొదలు కావాలి. చమురు ధరలు పెరిగితే రవాణా వ్యయం పెరిగి, దాని ప్రభావం అన్ని వస్తువులపై పడటం ఖాయం. బంగారం కోనుగోళ్లను ఏడాదిపాటు నిలిపి వేయాలని ప్రధాని సూచించగా, కేంద్ర ప్రభుత్వం తాజాగా బంగారం, వెండిపై దిగుమతి సుంకాలను 6 నుండి 15 శాతానికి పెంచడం కూడా ప్రజలపై భారాలు మోపడం తప్ప మరోటి కాదు. ప్రజలు త్యాగాలు చేస్తే ప్రజాప్రతినిధులు ఎంజాయ్ చేయడం ఎంతవరకు సమంజసం.

లక్షల్లో జీతు, భత్యాలు, ఉచిత బంగళాలు, కరెంట్ ఫ్రీ, ఫోన్లు ఫ్రీ ఎందుకో చెప్పాలి. ఇవన్నీ ప్రజలను ఉద్దరించే చర్యలు ఎంతమాత్రం కావు. దీనికితోడు చిన్న మధ్య తరహా పరిశ్రమలు ఒత్తిడిలో ఉండటం, రైతాంగ ఆదాయం స్థిరంగా లేకపోవడం వంటి అంశాలు దేశ ఆర్థిక వృద్ధిని తీవ్రంగా దెబ్బతీస్తున్నాయి. ధరల నియంత్రణ చర్యలు, ఉపాధి హామీ, వ్యవసాయ, చిన్న పరిశ్రమల రక్షణపై దృష్టి పెట్టాలి. పొదుపును సీరియస్‌గా తీసుకుని ప్రజాప్రతినిధుల జీతాలు, పెన్షన్లు రద్దు చేయాలి. వారి విదేశీ ప్రయాణాలను, విమానాలను వేసుకుని ఊరేగడాన్ని, హెలకాప్టర్లు వేసుకుని ఊరూరా తిరగడాన్ని అడ్డుకోవాలి. ఇవి మాత్రమే దేశానికి మేలు చేస్తాయి. ఈ దిశగా విప్లవాత్మక చర్యలకు దిగాలి.

## ఎలివేటెడ్ నిర్మాణానికి భూమి ఇచ్చిన రైతులకు చెక్కులు అందజేసిన కలెక్టర్ మను చౌదరి





**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ప్రతినిధి మే 14 సూర్య న్యూస్ :-** సికింద్రాబాదు నుండి శామీర్ పేట్ వరకు ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణానికి భూమి ఇచ్చిన తూంకుంట రైతులకు చెక్కులు అందజేసిన మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి. గురువారం కలెక్టర్ తన ఛాంబర్లో సికింద్రాబాదు నుండి శామీర్ పేట్ వరకు రాజీవ్ రహదారి నిర్మాణానికి తూంకుంట గ్రామంలో 24 ఏకరాలకు గాను మొదటి విడతగా 14,203 చదరపు గజాల స్థలాన్ని ఇచ్చిన రైతులకు అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డితో కలిసి కలెక్టర్ రూ.103 కోట్ల చెక్కును అందజేసారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మొదటి దఫాగా ఈ చెక్కులు అందించడం జరిగిందని, మిగిలిన వారికి తరువాత అందించడం జరుతుందని, ఇది నిరంతర ప్రక్రియ అని తెలిపారు. తమ భూమికి చదరపు గజం లక్ష రూపాయలుగా ధర నిర్ణయించడంలో కలెక్టర్ చోరవ తీసుకున్నారని రైతులు హర్షం వ్యక్తం చేసి కృతజ్ఞతలు అందజేసారు. మాజీ సర్పంచ్ సాగర్, సంజయ్ అగర్వాల్, విజయలక్ష్మి, సతీష్, పద్మప్రసాద్, అరుణ వీరందరు కలెక్టర్ ను శాలువతో సన్మానించారు.

## జనగణన2027 గృహ గణన పనులను పరిశీలించిన జోనల్ కమిషనర్ పింకేష్ కుమార్




**కుత్బుల్లాపూర్ మే 14 సూర్య న్యూస్ :-** జనగణన2027 తొలి దశలో భాగంగా నిర్వహిస్తున్న గృహ గణన కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో కుత్బుల్లాపూర్ జోనల్ కమిషనర్ పింకేష్ కుమార్ పరిశీలించారు. జీడిమెట్ల సర్కిల్ పరిధిలోని గణేశ్ నగర్, రిడ్జ్ టవర్ అపార్ట్మెంట్స్, గణేశ్ నగర్, పద్మ నగర్ ఫేజ్1, సుధర్శన్ రెడ్డి నగర్ ప్రాంతాలను ఆయన సందర్శించి గృహ గణన ప్రక్రియను సమీక్షించారు. ఈ సందర్భంగా ఎన్యూమరేటర్లు, సూపర్‌వైజర్లతో ముఖాముఖి మాట్లాడిన జోనల్ కమిషనర్, వివరాల నమోదు ప్రక్రియను ప్రత్యక్షంగా పర్యవేక్షించారు. ఈసారి జనగణన పూర్తిగా డిజిటల్ విధానంలో జరుగుతున్నందున, మొబైల్ యాప్ ద్వారా ప్రతి ఇంటి నంబర్, కుటుంబ సభ్యుల ప్రాథమిక వివరాలు, గృహ వసతుల సమాచారం ఎటువంటి పొరపాట్లు లేకుండా నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం నిర్దేశించిన 33 ప్రశ్నలపై ఎన్యూమరేటర్లకు సంపూర్ణ అవగాహన ఉండాలని, ప్రజల నుండి సేకరించిన సమాచారాన్ని అత్యంత గోప్యంగా పరిరక్షించాలని ఆయన స్పష్టం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశాభివృద్ధి, భవిష్యత్ ప్రణాళికల రూపకల్పనకు జనగణన కీలకమైన ఆధారమని పేర్కొన్నారు. ఇప్పటికే ఆన్‌లైన్ ద్వారా స్వయంగా వివరాలు నమోదు చేసుకున్న కుటుంబాల సమాచారాన్ని సిస్టమ్‌లో ధృవీకరించి, గణన ప్రక్రియను వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు. సాంకేతిక సమస్యలు తలెత్తిన పక్షంలో సూపర్‌వైజర్లు తక్షణమే స్పందించి పరిష్కరించాలని, నిర్ణీత గడువులోగా వంద శాతం గృహ గణన పూర్తి చేయాలని ఆయన లక్ష్యాన్ని నిర్దేశించారు. ఈ కార్యక్రమంలో చార్జి సెన్సస్ ఆఫీసర్, ఉప కమిషనర్ డి. శంకర్ సింగ్, అడిషనల్ చార్జి సెన్సస్ ఆఫీసర్ ఉదయ్ కుమార్, అలాగే సర్వే సిబ్బంది పాల్గొన్నారు.

## భీమేశ్వర స్వామి ఆలయ హుండీ ఆదాయం 2 కోట్లు

### భారీగా పెరిగిన భీమేశ్వరాల హుండీ లెక్కింపు

### భీమేశ్వర స్వామికి 175 గ్రాముల బంగారం, 12 కిలోల వెండి కానుకలు



**వేములవాడ టౌన్ మే 14 సూర్య న్యూస్ :-** వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామి వారి హుండీ ఆదాయాన్ని ఆలయ అధికారులు వెల్లడించారు. గత 44 రోజుల కాలానికి గాను భక్తులు సమర్పించిన కానుకలను లెక్కించగా 2,00,17,810 రూపాయల నగదు ఆదాయం వచ్చినట్లు తెలిపారు. నగదుతో పాటు 175 గ్రాముల మిశ్రమ బంగారం, 12 కిలోల 200 గ్రాముల మిశ్రమ వెండిని భక్తులు హుండీలో సమర్పించారు. ఆలయ ఈవో రమాదేవి, కరీంనగర్ ఏసీ ఆఫీస్ ప్రతినిధి రాజమౌళి పర్యవేక్షణలో ఈ హుండీ లెక్కింపు కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉప కార్యనిర్వహణాధికారి, సహాయ కార్యనిర్వహణాధికారులు, పర్యవేక్షకులు, ఆలయ సిబ్బంది, పోలీస్ సిబ్బంది రాజరాజేశ్వర సేవాసమితి సభ్యులు పాల్గొన్నారు.



EDITED, PUBLISHED AND OWNED BY N.MAHESHWAR REDDY PUBLISHED AT D.NO. 48-549, GANESH NAGAR, CHINTAL, QUTHBULLAPUR, MEDCHAL DIST. HYD - 500054, TELANGANA. PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO. 48-549, GANESH NAGAR, CHINTAL, QUTHBULLAPUR, MEDCHAL DIST. HYDERABAD -500 054. RNI TELTEL 2024/90138, CONTACT NO: 8985586689, EMAIL: suryavelugutelanganadesk@gmail.com, Web SITE: www.suryavelugu.com